www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 181 బుధవారం, నవంబర్ 18, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



బంగాళాఖాతంలో మరో తుపాన్ కలకలం!

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు.. భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల ముప్పు
- ఈ నెలలోనే మూడో తుపాన్ ముప్పు.. 19 నాటికి తీవ్ర తుపాన్‌గా అక్వాన్



గ్రామ ఎన్నికల అభ్యర్థులకు పోలీసు రక్షణ

● నామినేషన్ల సమయంలో ఆటంకాలు లేకుండా చూడాలి.. భద్రత కోరుతూ వచ్చిన వినతులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం



ప్రపంచ సవాళ్లపై ఉమ్మడి పోరు!

- అంతర్జాతీయ చట్టాల గౌరవానికి దేశాల పిలుపు..
సముద్ర భద్రత, వాణిజ్యం, ఆర్థిక సహకారంపై సంయుక్త ప్రకటన





పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

- చేయూత పింఛన్లతో వృద్ధులు, నిరుపేదలకు అండ.. సత్తుపల్లిలో పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

సత్తుపల్లి,నవంబర్ 17 : పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పెద్దలకు అండగా, పేదలకు తోడుగా చేయూత పింఛన్లు మంజూరు చేస్తున్నామని, సన్నబియ్యం పథకంతో పేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. మంగళవారం సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో మిగతా2లో...

సమ్మక్క సాగర్ అనుమతులకు సానుకూల సంకేతం!

- బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి..
త్వరలో ప్రక్రియ పూర్తి చేస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం హామీ



హైదరాబాద్,నవంబర్ 17 : ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మంగళవారం రాయ్‌పూర్‌లో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, తెలంగాణకు కలిగే ప్రయోజనాలను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విష్ణుదేవ్ సాయి ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.బ్యారేజీ పూర్తి స్థాయి నీటిమట్టం 83 మీటర్లు కాగా, 6.94 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించుకోవడమే ప్రాజెక్టు లక్ష్యమని వివరించారు. భూసేకరణ, పరిహారం, పునరావాసానికి మిగతా2లో...

తెలంగాణపై సోనియా మౌనం ఎందుకు?

- కాంగ్రెస్ నేతలపై కేటీఆర్ విమర్శలు..
మూడేండ్ల పాలనలో సాధించింది శూన్యమని వ్యాఖ్య



హైదరాబాద్,నవంబర్ 17 : సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నప్పుడు, ఆమె రాసిన ఆత్మకథ 'బిలాంగింగ్'లో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీనే అని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాభిక్ష కాదని, ప్రజల పోరాటం, కేసీఆర్ నాయకత్వంలో సాగిన ఉద్యమ ఫలితమని పేర్కొన్నారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేండ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే ప్రభుత్వ సాధనగా అభివర్ణించారు.రాష్ట్రానికి మిగతా2లో...

కోటి కుటుంబాలకు బీమా భరోసా!

- ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు..
19న సిద్దిపేట సభలో దరఖాస్తు విడుదల





పోలీసు పదోన్నతుల వివాదానికి పరిష్కారం

- అధికారుల మధ్య ఏకాభిప్రాయం..
పదోన్నతుల ప్రక్రియ వేగవంతం

హైదరాబాద్,నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్): పోలీసు అధికారుల పదోన్నతులకు సంబంధించి ఏళ్ల తరబడి కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. సీనియారిటీ, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ (ఆర్ఓఆర్), ఖాళీలు, అర్హతలపై ఉన్న అభ్యంతరాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు నిర్ణయించారు.
మిగతా2లో...

రైతుల కష్టాలు పట్టవా?

- ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. రైతులకు తప్పని ఇక్కట్లు
- కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి నెల రోజులైనా కొనుగోళ్లు లేవు.. వేగవంతం చేయాలని హరీశ్‌రావు డిమాండ్



కల్వకుర్తి,నవంబర్ 17 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మిగతా2లో...

ప్రపంచ సవాళ్లపై ఉమ్మడి పోరు!

మనీలా,నవంబర్ 17 : ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిణామాలు, పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో కలిసి ముందుకు సాగాలని తూర్పు ఆసియా దేశాలు సంకల్పించాయి. మనీలాలో మంగళవారం ముగిసిన తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు అనంతరం 'స్థిరమైన భవిష్యత్తు, పునరుద్ధరణ కోసం కలిసి ముందుకు' అనే శీర్షికతో సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. సముద్ర భద్రత, వాణిజ్య ఆంక్షలు, పెరుగుతున్న ధరలు, సరఫరా వ్యవస్థల బలోపేతం వంటి కీలక అంశాలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చాయి.ఆసియాన్ దేశాలతో పాటు భారత్, అమెరికా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, రష్యా తదితర దేశాలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. 1982లో కుదిరిన ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల ఒప్పందాన్ని గౌరవించాలని నేతలు స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సముద్ర వాణిజ్యం, నౌకాయానం, గగనతల ప్రయాణ స్వేచ్ఛను పరిరక్షించాలని పిలుపునిచ్చారు.సముద్ర వనరులు, జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థల సంరక్షణతో పాటు సముద్ర కాలుష్యం, వ్యర్థాల నివారణకు పరస్పర సహకారం పెంచుకోవాలని పేర్కొన్నారు. సముద్రగర్భంలోని కేబుళ్లు, పైప్‌లైన్లు, కీలక మౌలిక సదుపాయాలకు రక్షణ కల్పించాల్సిన



అవసరాన్ని గుర్తుచేశారు. వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. **ధరల నియంత్రణకు వాణిజ్య మార్గాలు** నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సరఫరాలో కొరత ఏర్పడకుండా వాణిజ్య మార్గాలను తెరిచి ఉంచాలని దేశాలు నిర్ణయించాయి. కీలక ఖనిజాలతో సహా సరఫరా వ్యవస్థలు అంతరాయాలను తట్టుకునేలా అభివృద్ధి చేయాలని పేర్కొన్నాయి. వాణిజ్య సమస్యలను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించాయి. వాయు, భూ, సముద్ర మార్గాల్లో అనుసంధానాన్ని విస్తరించడంతో పాటు ఇంధన రంగంలో సహకారాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చాయి.డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు, శాస్త్రసాంకేతిక పరిశోధనలు, నూతన ఆవిష్కరణల్లో పరస్పర సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి. ఆన్‌లైన్ మోసాలు, మనుషుల అక్రమ రవాణా, ఇంటర్నెట్ ద్వారా జరిగే లైంగిక వేధింపులు, దోపిడీ వంటి నేరాలను అరికట్టేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నాయి. ముఖ్యంగా పిల్లలు, బలహీన వర్గాల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశాయి.ఇంధన, ఆహార భద్రత, ఆరోగ్య వ్యవస్థల స్థిరత్వం, విపత్తుల సన్నద్ధత, సహాయక చర్యలు, వలస కార్మికుల రక్షణ వంటి అంశాల్లోనూ సహకారాన్ని బలోపేతం చేయాలని నేతలు నిర్ణయించారు. **శాంతియుత ఇండో-పసిఫిక్ లక్ష్యం: మోదీ** శాంతియుతమైన, సుస్థిరమైన, సంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం భారత్ ఆకాంక్ష అని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సులో ప్రసంగిస్తూ ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్ల పరిష్కారంలో చర్చలు, దౌత్యానికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఆసియా-పసిఫిక్ ప్రాంత భద్రత, రక్షణ అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు కీలక వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రాంతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సమ్మక్క సాగర్ అనుమతులకు సానుకూల సంకేతం!

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని, మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.**నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు స్థిరీకరణ** సమ్మక్క సాగర్ బ్యారేజీ ద్వారా ఎస్సారెస్పీ రెండో దశ కింద నాలుగు లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టును స్థిరీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రామప్పపాకాల లింక్ కెనాల్ ద్వారా మరో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించింది. బ్యారేజీకి అనుమతులు లభిస్తే ఈ ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు ప్రయోజనం చేకూరనుంది. **ముంపు తగ్గించేందుకు నిర్మాణ ప్రాంతం మార్పు** సమ్మక్క సాగర్ ప్రాజెక్టును తొలుత కాంతనపల్లి వద్ద నిర్మించాలని ప్రతిపాదించారు. అయితే అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉండటంతో పాటు 17 ఆదివాసీ గ్రామాలు, భద్రతా మౌలిక సదుపాయాలపై ప్రభావం పడుతుందని గుర్తించారు. దీంతో ముంపును తగ్గించేందుకు నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం పూర్తి స్థాయి నీటిమట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం 100 ఎకరాలకు మించదని అంచనా వేశారు. ఈ అధ్యయన నివేదికను ఐఐటీ ఖరగ్‌పూర్ జులై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9.88 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లోనే చెల్లించింది. సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో అనుమతుల ప్రక్రియ ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

కోటి కుటుంబాలకు బీమా భరోసా!

హైదరాబాద్,నవంబర్ 17 : రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది మంది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనున్నట్టు తెలిపారు.ఇప్పటికే అమలులో ఉన్న వివిధ బీమా పథకాల కింద జీవిత బీమాగా రూ.2 లక్షలు, ప్రమాద బీమాగా రూ.10 లక్షల వరకు అందిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 19న సిద్దిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించడంతో పాటు దరఖాస్తులను విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న వారిలో ఏ ఒక్కరూ కొత్త పథకం అమలుతో నష్టపోకూడదని అధికారులకు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.**మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు** అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని సూచించారు. పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇందిరమ్మ బీమా, చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

ఈ సమీక్షలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్, కార్యదర్శి మానిక్‌రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. తొలి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షలు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను రూ.40 వేల కోట్ల వ్యయంతో మంజూరు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారదర్శకంగా 72 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, ప్రశ్నాపత్రాల లీకేజీలకు తావులేకుండా గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు నియామకాలు చేపట్టామని చెప్పారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన ఆసరా పింఛన్లను దీపావళి నాటికి అర్హులైన మహిళలు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కులవృత్తుల వారికి కొత్తగా మంజూరు చేశామని తెలిపారు. ప్రతిపక్షాల ప్రచారాలను నమ్మకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.**మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం** కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో గత 33 నెలల్లో రూ.73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించామని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకర టీఎస్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొహమ్మద్ రెహానా కమల్, కమిషనర్ కోండ్ర నరసింహ, ఎంపీడీవో రావెళ్ల చిన్న నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టవా?

(మొదటి పేజీ తరువాయి)

నారాయణఖేడ్ పర్యటనలో భాగంగా నిజాంపేటలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు నెల రోజుల క్రితమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదని అన్నారు.

కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, తాగునీరు కూడా కల్పించకపోవడం బాధాకరమన్నారు.

సాగుకు సరిపడా విద్యుత్, నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే, పండించిన పంటను కూడా సకాలంలో కొనుగోలు చేయడం లేదని విమర్శించారు.ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, బార్‌దాన్, గోనె సంచులు, రవాణా సదుపాయాలు కల్పించి కొనుగోళ్లను వెంటనే వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో మరో తుపాన్ కలకలం!

న్యూఢిల్లీ,నవంబర్ 17 : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలపడుతుండటంతో మరో తుపాన్ ముప్పు పొంచి ఉంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో ఇప్పటికే అర్నాబ్, మురసు తుపాన్లు రాగా, తాజాగా మూడో తుపాన్ రానుండటం ఆందోళన కలిగిస్తోంది. దీనికి 'అక్వాన్'గా నామకరణం చేశారు. సముద్రంలో మేఘాలు వేగంగా కదులుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలుగు రాష్ట్రాలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది.ఇన్‌సాట్-3డీఎస్, ఇన్‌సాట్-3డీఆర్ ఉపగ్రహ చిత్రాల్లో ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో భారీగా మేఘాలు ఏర్పడినట్లు గుర్తించారు. అక్వాన్ తుపాన్ నవంబర్ 19 నాటికి మరింత బలపడి తీవ్ర తుపాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.**20న తీరం దాటే అవకాశం**ఈ నెల 20న నెల్లూరుతుని మధ్య తుపాన్ తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయవచ్చని హెచ్చరించారు. తుపాన్ ప్రభావంతో నవంబర్ 18 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ పరిస్థితులు మారనున్నాయి. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఈదురుగాలులతో పాటు ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. **మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు** సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. తీరప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గ్రామ ఎన్నికల అభ్యర్థులకు పోలీసు రక్షణ

అమరావతి,నవంబర్ 17 :
రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులకు తగిన పోలీసు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్లే సమయంలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా చూడాలని పోలీసులకు స్పష్టం చేసింది. భద్రత కోరుతూ అభ్యర్థులు ఈ-మెయిల్, వాట్సాప్ ద్వారా పంపిన వినతులను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ మండవ కిరణ్మయి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు భద్రత కోరుతూ వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్న తమకు రక్షణ కల్పించాలని పోలీసులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వి. సాయికుమార్, సానేపల్లి రామలక్ష్మణరెడ్డి, కొమ్మారెడ్డి దివాకర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు కోర్టుకు తెలిపారు.ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని పిటిషనర్లు ఆరోపించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

తెలంగాణపై సోనియా మౌనం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెబుతున్న ప్రభుత్వం.. ఎన్ని పరిశ్రమలు ప్రారంభమయ్యాయి, ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐటీ ఉద్యోగాలు తగ్గుతున్నాయని, భూముల ధరలు పడిపోతున్నాయని విమర్శించారు. హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లకు పెరుగుతున్న డిమాండ్ నగరంలో నీటి కొరతకు నిదర్శనమని అన్నారు.22ఏ పేరుతో భూములను బ్లాక్ చేయడం, హైడ్రా పేరుతో కూల్చివేతలు చేపట్టడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింటోందని కేటీఆర్ ఆరోపించారు. పేదల ఇళ్లపై చర్యలు తీసుకుంటూ పెద్దల అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాంధీ కుటుంబానికి బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నిర్వహించిన భారత్ సమ్మిట్ వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని, దానికి ఖర్చు చేసిన నిధులను ప్రజల అవసరాలకు వినియోగించి ఉంటే బాగుండేదని అన్నారు. రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ రైతులకు తగిన సహాయం అందడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం రాజకీయాలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.

పోలీసు పదోన్నతుల వివాదానికి పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

డీజీపీ సీవీ ఆనంద్ చొరవతో మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌ల సివిల్ ఎస్సైలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పదోన్నతుల ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, సీనియారిటీ వివాదాలు, రోస్టర్ పాయింట్లు, ఖాళీలపై చర్చించారు. కోర్టు కేసులు, ఇతర వివాదాల కారణంగా అర్హులైన అధికారులు పదోన్నతులు కోల్పోకుండా ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలని డీజీపీ సూచించారు.**తొలిదశలో 54 అదనపు ఎస్పీ పోస్టులు** డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు తొలిదశలో 54 పోస్టులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండో దశలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం న్యాయపరమైన వివాదాలు లేని 12 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. ప్యానల్ ఇయర్‌లో మరో 10 పోస్టులు కేటాయించనున్నట్లు వెల్లడించారు.సీనియారిటీ, సర్వీసు కాలం, రోస్టర్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని పదోన్నతి జాబితాలను సిద్ధం చేశారు. సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రక్రియను వేగవంతం చేస్తానని డీజీపీ తెలిపారు. అర్హులైన అధికారులకు నిబంధనల ప్రకారం న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ ఎం. భగవత్, అదనపు డీజీలు, ఐజీలు, డీఐజీలు, ఇతర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ వేళ ఉద్యోగులకు సెలవు

● 23 పట్టణ స్థానిక సంస్థల్లో నవంబర్ 26న స్థానిక సెలవు..
గ్రామ పంచాయతీ ఎన్నికల రోజుల్లోనూ వెసులుబాటు

అమరావతి,నవంబర్ 17 : ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో 23 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ఈ నెల 26న స్థానిక సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు నగరపాలక సంస్థలు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు ఈ సెలవు వర్తించనుంది.ఆయా ప్రాంతాల్లోని ప్రైవేటు సంస్థలు, కంపెనీలు కూడా తమ ఉద్యోగులకు సెలవు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.మరోవైపు గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల పోలింగ్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో మూడు విడతలుగా జరగనుంది. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పోలింగ్ రోజున నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం1881 ప్రకారం స్థానిక సెలవు ప్రకటించే అధికారాన్ని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం కల్పించింది. సెలవు ప్రకటించడం సాధ్యం కాని చోట్ల ఉద్యోగులు ఓటు వేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల యాజమాన్యాలకు స్పష్టం చేసింది.

డిప్యూటీ కమిషనర్ కుర్చీలో ఉన్నా..
పెత్తనం మరొకరిదా?

- ప్రభుత్వ కార్యాలయాన్ని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చేశారా? దుండిగల్ సర్కిల్‌లో అసలు అధికారం ఎవరిది?
- అధికారులు బొమ్మలా.. తెరవెనుక సూత్రధారి తిరుపతేనా? ఉన్నతాధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు?
- ఎవరికి ఎంత వాటా? ఏ బిల్డర్‌కు ఎంత వెసులుబాటు? తెరవెనుక సాగుతున్నాయంటున్న వ్యవహారాలపై విచారణ ఏది?
- సీఎంసీ ఖజానాకు చేరాల్సిన ఆదాయం ఎక్కడికి వెళ్తోంది? వసూళ్ల లెక్కలు బయటపెట్టే ధైర్యం అధికారులకు ఉందా?
- అక్రమ సెల్లార్లకు అండ ఎవరిది? ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయా? బిల్డర్ల ప్రయోజనాలే ప్రాధాన్యమా?
- తిరుపతి ప్రమేయంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నా డిప్యూటీ కమిషనర్ మౌనం ఎందుకు? ఆ మౌనం వెనుక కారణాలేమిటి?
- ఫైళ్లపై సంతకాలు అధికారులవి.. నిర్ణయాలు మాత్రం మరొకరివా? ప్రభుత్వ పాలనలో ఈ కొత్త పెత్తనం ఏమిటి?
- సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట లేదా? నిబంధనలు సామాన్యులకేనా.. పలుకుబడి ఉన్న బిల్డర్లకు వర్తించవా?
- ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్న ఆరోపణలు.. ప్రత్యేక ఆడిట్‌కు కమిషనర్ సిద్ధమేనా?
- అధికారుల మౌనం.. బిల్డర్ల ధీమా.. తిరుపతి ప్రమేయంపై ప్రజల్లో అనుమానాలు! అసలు నిజాలు నిగ్గు తేల్చేదెవరు?
- దుండిగల్ సర్కిల్‌లో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోందా? వ్యక్తిగత ఆదేశాల వ్యవస్థ నడుస్తోందా?
- అక్రమాలపై ఫిర్యాదులు చేసినా స్పందన కరువు.. అధికారుల బాధ్యతారాహిత్యానికి సమాధానం చెప్పేదెవరు?
- కమిషనర్ జోక్యం చేసుకోకపోతే సర్కిల్--59లో పరిస్థితులు మారేదెప్పుడు? బాధ్యులపై చర్యలెప్పుడు?
- దుండిగల్ సర్కిల్--59ను శాసిస్తున్నది తిరుపతేనా?
- అధికారుల కుర్చీలు వేరైనా.. పెత్తనం మాత్రం ఒకరి కనుసైగలోనేనా?
- బిల్డర్లతో బంధాలేంటి? అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు లేవు?







కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) : దుండిగల్ సర్కిల్--59లో ప్రభుత్వ పాలన సాగుతోందా? లేక ఓ వ్యక్తి కనుసైగలతో వ్యవహారాలు నడుస్తున్నాయా? అధికారికంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు ఉన్నప్పటికీ తెరవెనుక తిరుపతి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. చైన్‌మెన్ నుంచి ఉన్నతాధికారుల వరకు ఆయన చెప్పిందే వేదమన్న ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఎవరికి ఏ పని అప్పగించాలి? ఏ నిర్మాణాన్ని వదిలేయాలి? ఎవరిపై చర్యలు తీసుకోవాలి? అన్న వ్యవహారాల్లో సైతం తిరుపతి ప్రమేయం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారులు నామమాత్రమేనా.. అసలు పెత్తనం తిరుపతిదేనా?

ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి అధికారికి ఒక హోదా, బాధ్యత, అధికార పరిధి ఉంటుంది. కానీ దుండిగల్ సర్కిల్--59లో మాత్రం అధికారిక కుర్చీల్లో ఒకరు కూర్చుంటే, నిర్ణయాలు మరొకరి కనుసైగల్లో జరుగుతున్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చైన్‌మెన్ నుంచి కమిషనర్ స్థాయి వరకు తిరుపతి మాటే చెల్లుబాటు అవుతోందన్న ఆరోపణలపై సంబంధిత అధికారులు ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు? ప్రభుత్వ శాఖలో వ్యక్తిగత పెత్తనానికి అవకాశం ఎలా ఏర్పడింది? అధికారుల స్వతంత్ర నిర్ణయాధికారం ఏమైంది?



డిప్యూటీ కమిషనర్ మౌనం వెనుక మర్మమేమిటి?

సర్కిల్‌లో ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నా డిప్యూటీ కమిషనర్ ఎందుకు స్పందించడం లేదన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. తిరుపతి ప్రమేయంపై వస్తున్న ఆరోపణలు అధికారుల దృష్టికి వెళ్లలేదా? తెలిసినా పట్టించుకోవడం లేదా? లేక తెరవెనుక వ్యవహారాలపై స్పందించలేని పరిస్థితి ఉందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారుల మౌనాన్ని ప్రజలు అనేక రకాలుగా అర్థం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ బహిరంగంగా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

వాటాల లెక్కలు ఎవరి చేతుల్లో?

ఎవరికి ఎంత వాటా? ఏ పనికి ఎంత? ఏ నిర్మాణానికి ఎలాంటి వెసులుబాటు? అన్న లెక్కలు తెరవెనుక సిద్ధమవుతున్నాయనే తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిలో వాస్తవమెంత? ఏమైనా అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయా? ఎవరెవరి ప్రమేయం ఉంది? అన్న అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలి. అధికారిక రికార్డులు, అనుమతుల ప్రక్రియ, వసూళ్ల వివరాలు, ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తే అసలు వ్యవహారం బయటపడే అవకాశం ఉంది.

సీఎంసీ ఖజానా ప్రజల సొమ్మా.. వ్యక్తుల జేబుల కోసమా?

మున్సిపల్ కార్పొరేషన్‌కు రావాల్సిన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిందే. భవన నిర్మాణ అనుమతులు, సెల్లార్ అనుమతులు, జరిమానాలు, ఇతర రుసుముల రూపంలో ఎంత ఆదాయం రావాలి? వాస్తవంగా ఎంత వసూలవుతోంది? ఖజానాలో ఎంత జమ అవుతోంది? మధ్యలో ఏమైనా గల్లంతవుతోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. సీఎంసీ ఆదాయాన్ని వ్యక్తిగత వసూళ్లకు ముడిపెడుతున్నారన్న ఆరోపణలు నిజమో కాదో తేల్చేందుకు ప్రత్యేక ఆర్థిక ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఉంది.



బిల్డర్లకు రక్షణ కవచంఎవరు?

సర్కిల్--59 పరిధిలో అక్రమ సెల్లార్లు, అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నా చర్యలు ఎందుకు కనిపించడం లేదు? సామాన్యుల నిర్మాణాలపై నిబంధనల పేరుతో నోటీసులు, కూల్చివేతల హెచ్చరికలు జారీ చేసే టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం, పలుకుబడి ఉన్న నిర్మాణ దారుల విషయంలో మాత్రం ఎందుకు వెనుకడుగు వేస్తోంది? బిల్డర్లకు అండగా నిలుస్తున్నదెవరు? ఫిర్యాదులపై చర్యలు తీసుకోకుండా ఫైళ్లను పక్కన పెట్టే పరిస్థితి ఎందుకు ఏర్పడింది?

ఫైళ్లలో అధికారుల సంతకాలు.. తెరవెనుక ఆదేశాలు మరొకరివా?

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి నిర్ణయానికి అధికారిక ప్రక్రియ ఉండాలి. కానీ దుండిగల్ సర్కిల్‌లో నిర్ణయాల వెనుక తిరుపతి ప్రమేయం ఉందన్న ఆరోపణలు నిజమైతే అది పరిపాలనా వ్యవస్థకే సవాలు. ప్రభుత్వ ఉద్యోగుల విధులను ప్రభావితం చేసే స్థాయిలో ఒక వ్యక్తి జోక్యం చేసుకుంటున్నారా? అధికారులే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఉందా? ఈ అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.

కమిషనర్ ఇప్పటికైనా మేల్కొంటారా?

దుండిగల్ సర్కిల్--59లో తిరుపతి ప్రమేయంపై వస్తున్న ఆరోపణలను ఉన్నతాధికారులు తేలిగ్గా తీసుకోవద్దు. డిప్యూటీ కమిషనర్ పాత్ర, టౌన్‌ప్లానింగ్ అధికారుల విధుల నిర్వహణ, బిల్డర్లకు జారీ చేసిన అనుమతులు, అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలు, సీఎంసీ ఆదాయ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలి. అవసరమైతే ప్రత్యేక ఆడిట్ నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలి. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



గ్రిండర్ యాప్‌తో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



హైదరాబాద్:దేటింగ్ యాప్ ద్వారా పరిచయాలు! వీడియో కాల్స్ చేస్తూ ఆస్తుల వివరాలు ఆరా! నమ్మకంగా మాట్లాడుతూ యువకులతో దేటింగ్! మద్యంలో మత్తుమందు కలిపి బంగారు ఆభరణాలు చోరీ! అనంతరం ఫోటోలు తీసి బ్లాక్ మెయిలింగ్! ఇదీ స్వలింగ సంపర్కుల పేరిట హైదరాబాద్‌లో సాగిస్తున్న నయాదందా. పక్కా సమాచారంలో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారి నుంచి 36 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని గురించి పూర్తి వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.పరిచయాలు పెంచుకుని బ్లాక్‌మెయిల్‌ఈజీ మనీకి అలవాటుపడి సరికొత్త దోపిడీకి పాల్పడుతున్న ముఠాగుట్టు రట్టైంది. గ్రిండర్ యాప్ ద్వారా యువకులతో పరిచయాలు పెంచుకొని ఆపై బ్లాక్‌మెయిల్, దోపిడీకి పాల్పడుతున్న ఐదుగిరిని మల్కాజ్‌గిరి పోలీసులు అరెస్ట్ చేశారు. దేటింగ్ యాప్ ద్వారా యువకులకు వలవేస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీగా డబ్బులు కాజేసినట్లు గుర్తించారు. నిందితులంతా కలిసి గ్రిండర్ యాప్‌లో ఆన్‌లైన్ చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా బాధితులతో పరిచయం పెంచుకొని మోసాలకి పాల్పడినట్లు గుర్తించారు. బాధితులు ఒంటరిగా ఉంటున్నారా? వారి వద్ద బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఉన్నాయా అనే వివరాలని వీడియో కాల్స్‌లో ముందే ఆరా తీసేవారని పోలీసులు తెలిపారు.మద్యంలో మత్తు మందుపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ ప్రధాన నిందితుడు. తేజావత్ సంతోశ్(25), కబానోతు విద్యాసాగర్(21), బానోతు కార్తీక్(18), రెడ్డిగారి దినేశ్ కుమార్ రెడ్డి(32) అలాగే చందుతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు. దినేశ్ వృత్తిరిత్యా వైద్యుడు. గతంలో పలు ఆసుపత్రిలో పనిచేశాడు. అయితే దినేశ్‌కు ఒకటే కిడ్నీ ఉండటంతో ఎక్కువ కష్టపడకుండా డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. ఆ ఉద్దేశంతోనే ఈ ముఠాతో చేతులు కలిపాడు. ఈ ముఠా నేరం చేసే విధానం కూడా పక్కా ప్రణాళికతో ఉండేది. గ్రిండర్ యాప్‌లో బాధి తుడిని గుర్తించేవారు. బాధితులకు నమ్మకం కుదిరిన తర్వాత, ఇంటికి వచ్చి కలిసి మద్యం సేవించేవారని తెలిపారు. ప్రణాళిక ప్రకారం మద్యంలో మత్తుమందు కలిపి ఇచ్చి బాధితులు స్పృహ కోల్పోయాక ఇంట్లోని బంగారం, విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యే వారని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు.“తేజావత్ సంతోశ్, కబానోతు విద్యాసాగర్, బానోతు కార్తీక్, దినేశ్ కుమార్ వీరంతా ముఠాగా ఏర్పడి గ్రిడ్ అనే గే యాప్ ద్వారా దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితులకు మాయమాటలు చెప్పి నమ్మించేవారు. వీడియోకాల్ ద్వారా బాధితుల ఒంటిపై ఉండే బంగారాన్ని గమనించేవారు. అలా బాధితుడి ఇంటికి వెళ్లి మత్తు మందు కలిపిన బీరు ఇచ్చి నగదును తీసుకుని పరారయ్యేవారు. మాకు అందిన ఫిర్యాదుతో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. వారి వద్ద ఉన్న సొమ్మును స్వాధీనం చేసుకున్నాం” – సుమతి, మల్కాజ్‌గిరి సీపీనిందితుల నుంచి సొమ్ము స్వాధీనంనిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 14 నేరాలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వ్యక్తిగత , ప్రైవేట్‌ఫోటోలు, వీడియోలని ఎట్టిపరిస్థితుల్లో పరిచితులతో పంచుకోవద్దని వివరించారు. మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

నిమ్స్ ఆసుపత్రిలో మరోసారి ఏసీబీ సోదాలు.. టెండర్ల రికార్డుల పరిశీలన



హైదరాబాద్, నవంబర్ 17: నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆస్పత్రిలో ఏసీబీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో రికార్డ్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు 10 మంది ఏసీబీ అధికారుల బృందం తనిఖీల్లో పాల్గొంది. గత నెల అక్టోబర్‌లో జరిగిన సోదాలకు అనుగుణంగా మరోసారి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. మ్యాన్‌పవర్ రిక్రూట్‌మెంట్, సెక్యూరిటీ, క్యాంటీన్, స్టోర్స్, మెడికల్ షాపు టెండర్ల పత్రాలను పరిశీలించినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు అడిగిన డాక్యుమెంట్స్‌ను డాక్టర్లు అందించినట్లు తెలుస్తోంది.ఈ ఏడాదిలో వరుసగా నాలుగోసారి నిమ్స్ ఆస్పత్రిలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. గత నెల నిమ్స్‌లో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. క్యాంటీన్, మెడికల్ స్టోర్లు, సర్జికల్ స్టోర్లలో సోదాలు చేశారు. లంచాల వ్యవహారానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. 2014 నుంచి నిమ్స్ హాస్పిటల్లో జరిగిన అక్రమార్కుల దందాపై ఫోకస్ పెట్టిన ఏసీబీ ఈ మేరకు సోదాలు నిర్వహిస్తోంది.లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్నిమ్స్‌లో నిధుల అవకతవకలు, ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్‌కు బెయిల్ మంజూరు అయ్యింది. భాస్కర్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. ప్రతి మంగళవారం పోలీసుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రూ.25 వేల నగదు, రెండు పూచీకత్తులు సమర్పించాలని లక్ష్మీ భాస్కర్‌కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగిలిన భూమ ిలను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తో ంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయిం చిన భూ మిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందో బస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికా రులు వెల్లడించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ఫ్లాట్ల వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

‘హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి’



హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగతంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏలోని భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాలంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నందున హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోడూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

ఓఆర్ఆర్‌పై సైన్ బోర్డులు కనిపించక కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం



హైదరాబాద్ :నగరం చుట్టూ విస్తరించి ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై కొన్ని ప్రాంతాల్లో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. అవసరమైన ప్రదేశాలలో సూచిక బోర్డులు లేక అవస్థలు పడుతున్నారు. అవి ఉన్నచోట చెట్ల కొమ్మలు అల్లుకు పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వారు దిగాల్సిన ప్రదేశానికి 20–30 కిలోమీటర్ల ముందుకెళ్లి, ఆ తర్వాత విషయం గ్రహించి సర్వీస్ రోడ్డు మీదుగా వెనక్కి ప్రయాణిస్తున్నారు. తాము తరచుగా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నామని వాహనదారులు తమ అనుభవాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హెచ్ఎండీఏ అధికారులను ట్యాగ్ చేస్తున్నారు.సూచికలు కనిపించకపోవడంతో తికమకహైదరాబాద్? ఔటర్ రింగ్ చుట్టూ 22 ఇంటర్ ఛేంజ్‌లు ఉన్నాయి. సర్వీస్ రోడ్డుపై నుంచి ఔటర్ రింగ్‌లోకి రావాలంటే ఇంటర్‌ఛేంజ్ ద్వారానే రావాలి. ఔటర్ రింగ్ నుంచి కిందకు వెళ్లేటప్పుడూ ఇంటర్‌ఛేంజ్‌ల నుంచే కిందకు దిగాల్సి ఉంటుంది. దీనికోసం వాహనదారులు 5 కిలోమీటర్ల ముందుగానే సూచిక బోర్డులను చూసుకొని, దీనికి అనుగుణంగా అప్రమత్తంగా ఉండాలి. అయితే ఈ బోర్డులు ఒకటి లేదా రెండుచోట్ల మాత్రమే ఉంటున్నాయి. కొన్ని చోట్ల చెట్ల కొమ్మలతో సూచికలు మూసుకుపోతున్నాయి.దారి తప్పిపోయామని గ్రహించి తిరుగు ప్రయాణంఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులకు ఔటర్ రింగ్ గురించి పెద్దగా అవగాహన ఉండదు. దీంతో వారు సైన్ బోర్డులను చూడకుండా ముందుకు వెళుతున్నారు. కొన్నిసార్లు కిలోమీటర్ల మేర ముందుకు వెళ్లి దారి తప్పిపోయామని గ్రహించి వెనక్కి తిరిగి వస్తున్నారు. ఓఆర్ఆర్ నిర్వహణకు ప్రతి సంవత్సరం భారీగా నిధులు వెచ్చిస్తున్నారు. అయితే చెట్లు, కొమ్మలు కత్తిరించకపోవడం, అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ మార్గాల్లో నిత్యం సమస్యలేపటా న్‌చెరు – మేడ్చల్ మధ్య సర్వీస్ రోడ్డుకు లేదా ఎగ్జిట్‌లకు దారితీసే సూచిక బోర్డులను చెట్లు, పొదలు పూర్తిగా కప్పివేస్తున్నాయి.ఘట్‌కేసర్ – పెద్ద అంబర్‌పేట మార్గంలో చెట్ల కొమ్మలు స్పీడ్ లిమిట్ బోర్డులకు అడ్డుగా ఉంటున్నాయి. ఎగ్జిట్? 17, 18ల ముందున్న సైన్? బోర్డులను చెట్ల కొమ్మలు పూర్తిగా కప్పేసి ఉంటున్నాయి.శంషాబాద్ – రాజేంద్రనగర్ మార్గాల్లోని విమానాశ్రయ కారిడార్‌లో సరైన సూచిక బోర్డులు లేకపోవడంతో ఈ మార్గంలో కొత్తగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్పీడ్? లిమిట్ తెలియకపోవడం తోసరైన సైన్ బోర్డులు లేకపోవడం, స్పీడ్? లిమిట్ తెలియకపోవడంతో ఔటర్ రింగ్ రోడ్డులోకి ప్రవేశించే కొత్త వాహనదారులు గందరగోళానికి గురవుతున్నా రు. కొన్నిసార్లు ముందు పార్క్ చేసిన వాహనాలను ఢీకొంటున్నారు. రాత్రి వేళలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి.ఎక్కడికక్కడ భారీ వాహనాలు నిలపడంతోమరోవైపు ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ట్రక్కులను నిలిపి ఉంచుతున్నారు. ఈ కారణంగా నూ సైన్ బోర్డులు కనిపించడం లేదు. ఇలా ఎక్కడికక్కడ వాహనాలు నిలపడంతో దారి తప్పిపోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రమాదాలూ సంభవిస్తున్నాయి. రోడ్డు మెలిక తిరిగే ప్రాంతాల్లో వాహనాలు పార్కు చేసినా, రాత్రి సమయాల్లో వాహనాన్ని నిలిపినా వెనక నుంచి వస్తున్న వాహనాలు సైతం ఢీకొట్టి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ తరహా ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

హైదరాబాద్‌లో కల్తీ మద్యం కలకలం.. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ విక్రయాలు



హైదరాబాద్, నవంబర్ 17: నగరంలో కల్తీ మద్యం కలకలం రేపింది. చీప్ లిక్కర్‌ను మిక్సింగ్ చేసి ఖరీదైన బ్రాండ్ల పేరుతో కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసులు కథనం ప్రకారం.. శంషాబాద్‌లోని శాతంరాయి ప్రాంతంలో నివాసముండే అశోక్ అనే వ్యక్తి.. బగ్గ డిస్టిలరీలో ఉద్యోగం చేసేవాడు. కొన్ని రోజుల క్రితం ఉద్యోగం మానేసి.. క్యాబ్ డ్రైవర్‌గా పనికి చేరాడు. అయితే.. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో.. డిస్టలరీలో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించి.. కల్తీ మద్యం తయారీకి తెరలేపాడు. తన ఇంటి వద్దనే మద్యం తయారు చేసి.. క్యాబ్ నడుపుతూ.. మద్యాన్ని డెలివరీ చేస్తున్నాడు. కాగా.. ఈ దందాను గమనించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ ధనుంజయ్ డీటీఎఫ్ అధికారులకు సమాచారం అందించగా.. ఈ వ్యవహారం బయటపడింది.ఎక్సైజ్ అధికారులు అశోక్ ఇంటిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఖరీదైన మద్యం బాటిల్స్‌లో చీప్ లిక్కర్ నింపుతుండగా.. అశోక్‌ను పట్టుకున్నారు. 560 విలువైన డాన్ టెన్ చీప్ లిక్కర్‌తో.. ఖరీదైన మద్యం బాటిల్స్‌ను నింపుతున్నట్లు వారు గుర్తించారు.స్క్రూప్ దుకాణం నుంచి ఖాళీ ఖరీదైన మద్యం బాటిళ్ల సేకరించి.. వాటిని శుభ్రపరచి.. కల్తీ మద్యాన్ని నింపి విక్రయిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 10 ఫుల్ బాటిల్స్ కల్తీ మద్యాన్ని, 30 ఖాళీ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం.. కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న అశోక్‌తో పాటు.. అతనికి సహకరించిన స్క్రూప్ దుకాణం యజమాని యాకూబ్ పాషాలను అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రిజిస్ట్రేషన్లలో అక్రమాలపై విజిలెన్స్ ఫోకస్
భూముల డాక్యుమెంట్లను తనిఖీ చేస్తున్న అధికారులు



హైదరాబాద్, నవంబరు 17 : వనస్థలిపురం మునగనూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు (మంగళవారం) ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులు ఆరా తీశారు. భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలను తనిఖీ చేశారు.ఈ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ సోదాల్లో ఏయే అంశాలు వెలుగులోకి వచ్చాయనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. విజిలెన్స్ అధికారుల తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత – స్థానికుల రాకతో పారిపోయిన జేసీబీ డ్రైవర్



హైదరాబాద్:హైదరాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే హైటెక్ సిటీ ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ పశువుల ఆసుపత్రి భవనాన్ని అర్ధరాత్రి వేళ కూల్చివేయడం స్థానికంగా కలకలం రేపింది. ఇదేదో ప్రైవేటు వ్యక్తులు చేసిన పని అనుకుంటే పొరపాటు. స్వయంగా మున్సిపల్ అధికారులే కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ శాఖకు చెందిన భవనాన్ని సదరు శాఖకు ఎటువంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండానే నేలమట్టం చేశారు. ఇందంతా ప్రభుత్వ ఆసుపత్రి వెనక ఉన్న ఓ బడా వాణిజ్య సముదాయానికి మేలు చేసేందుకు అధికారులు చేస్తున్న వ్యవహారంగా తెలుస్తోంది.ఇది ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిమాదాపూర్? పోలీస్ స్టేషన్? నుంచి సైబర్? టవర్స్?కు వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే పశువుల ఆసుపత్రి భవనం ఉంది. సర్వే నంబర్? 87లో దాదాపు 500 గజాల్లో పశు సంవర్ధక శాఖ నిర్మించిన నాలుగు గదుల్లో ఆసుపత్రి కొనసాగుతుంది. వర్షాకాలంలో కురుస్తుండటంతో రోడ్డు వైపు ఉన్న రెండు గదులను ఖాళీ చేసి, వెనక వైపు ఉన్న గదిలోకి పశువుల ఆసుపత్రిని మార్చారు. చాలా కాలంగా సదరు గదులు ఖాళీగా ఉండటంతో, 6 ఏళ్ల క్రితం ప్రభుత్వం వాటిని విజయ డెయిరీకి కేటాయించింది. ఆ రూములకు మరమ్మతులు చేయించిన విజయ డెయిరీ సంస్థ అందులో పాల విక్రయ కేంద్రం నిర్వహిస్తున్నారు.”ఆసుపత్రి భవనం కూల్చివేత విషయమై మాకు సమాచారం, నోటీసులు ఇవ్వలేదు. సీఎంసీ అధికారులే కూల్చి వేశారని తెలిసింది. ఆసుపత్రి భవనం ఫుట్?పాత్? మీదకు వచ్చిందని చెబుతున్నారు. ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడెందుకు వచ్చిందనే విషయంలో సమాధానం లేదు” – శ్రీలతారెడ్డి, మాదాపూర్ పశువుల ఆసుపత్రి వైద్యురాలు అర్ధరాత్రి జేసీబీతో గదుల కూల్చివేతవారం క్రితం భవనం కూల్చివేస్తున్నామని, రెండు రోజుల్లో ఖాళీ చేయాలని సీఎంసీ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 10న మున్సిపల్ అధికారులు మళ్లీ వచ్చి ఖాళీ చేయించారు. ముందు భాగాన్ని మాత్రమే మేం కూల్చివేశాం. పక్కన గదిని ఎవరూ కూల్చివేశారో తెలియదు. అర్ధరాత్రి పూట కూల్చివేతలకు మా సిబ్బంది వెళ్లలేదు. ఆసుపత్రి వెనుక ఉన్న భవనం కోసం కూల్చివేతలు చేశారన్న ఆరోపణల్లో నిజం లేదు”

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా



అమరావతి, నవంబర్ 17: అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. ఈ ఘటనపై ప్రజారోగ్య సంచాలకుడు ఆర్. వెంకటరమణ, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత రాత్రి భోజనంలో సాంబారు తిన్న తర్వాత సుమారు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రికి అధికారులు వివరించారు. నలుగురు విద్యార్థులను గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేశామన్నారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే అవసరమైన వైద్య సేవలు, లక్షణాలను బట్టి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, పరిస్థితి అదుపులోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్త ంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్‌యాదవ్‌స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

17 ఏళ్లకే సేవా పథంలో అడుగులు - మైత్రేయి జిచ్కర్ స్ఫూర్తిదాయక ప్రయాణం!



అమరావతి:తండ్రి ఆశయాల సాధన కోసం 17 ఏళ్ల వయసులోనే సామాజిక సేవా కార్యక్రమాల వైపు మైత్రేయి జిచ్కర్ అడుగులేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన ఈ సోషల్ ఆంత్రప్రెన్యూర్, విద్యా సామాజికవేత్త, జీరో గ్రావిటీ అనే సంస్థ నెలకొల్పి సమాజ సేవలో యువతను భాగస్వాములను చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడుల రూపురేఖలను "ది హ్యాపీ స్కూల్ ప్రాజెక్టు" పేరిట మారుస్తూ వేల మంది నిరుపేద విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపుతున్నారు. "మనమంతా ఒకరికొకరం తోడుగా ఉండాలి" అనే నినాదంతో సమాజంలోని అట్టడుగువర్గాల మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఏ దిక్కూ లేని నిరాశ్రయుల కోసం షెల్టర్ హోమ్స్ నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మైత్రేయి జిచ్కర్ విశేష కృషి చేస్తున్నారు.మైత్రేయి తండ్రి శ్రీకాంత్ జిచ్కర్ తొలుత ఐపీఎస్ అధికారిగా, తర్వాత ఐఏఎస్ అధికారిగా పనిచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు. చిన్నతనం నుంచే క్షేత్రస్థాయి పరిస్థితులను దగ్గర నుంచి చూస్తూ పెరిగిన మైత్రేయికి సేవాభావం అలవడింది. ఆమెకు 14 ఏళ్ల వయసున్నప్పుడు తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ ఘటన ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్న మైత్రేయి సమాజసేవలో యువతను భాగస్వాములను చేశారు. వారిలో సామాజిక బాధ్యత పెంపొందించటమే లక్ష్యంగా 'జీరో గ్రావిటీ' సంస్థను స్థాపించారు. తర్వాత ఆమె సేవలను విద్య, బాలల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కార్యక్రమా లకు విస్తరించారు.జీరో గ్రావిటీ సంస్థకు చీఫ్ హ్యాపీనెస్ ఆఫీసర్‌గా మైత్రేయి వ్యవహరిస్తున్నారు. సహానుభూతి, కలిసి పనిచేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాల్ని చాటిచెప్పే వాలంటరీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. 2008లో కేవలం కొద్ది మందితో ప్రారంభమైన జీరో గ్రావిటీ సంస్థతో ఇప్పుడు 3 వేల మందికి పైగా యువ వాలంటీర్లు అనుసంధానమై ఉన్నారు. విద్య, సుస్థిరత, ఆరోగ్యం, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. అంతేకాక మైత్రేయి తన తండ్రి పేరిట నెలకొల్పిన డాక్టర్ శ్రీకాంత్ జిచ్కర్ ఫౌండేషన్ ద్వారా విద్యా, వైద్య సేవలు అందిస్తున్నారు. సందీపని స్కూల్ ట్రస్టీగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (జుఎవీ) ద్వారా విద్యార్థి కౌన్సిల్ ఎన్నికల నిర్వహణ వంటి వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు.బడుల రూపురేఖలు మార్చేసినిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ బడులను బాగు చేయటం కోసం మైత్రేయి 'ది హ్యాపీ స్కూల్' ప్రాజెక్టు మొదలుపెట్టారు. బడిగోడలు, పిల్లర్లకు అందమైన రంగులేసి వాటిపై ఎక్కాలు, అక్షరాలు, పజిల్స్ వంటివి గీయించారు. పిల్లల్ని బడి వైపు ఆకర్షించేలా, ఆడుకుంటూనే పాఠాలు నేర్చుకునేలా పాఠశాలలను తీర్చిదిద్దారు. తరగతి గదుల్లోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా మార్పులు చేశారు. పిల్లలకు కుర్చీలు, బల్లలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, గ్రంథాలయం, స్వచ్ఛమైన తాగునీరు, మరుగుదొడ్ల వసతి కల్పించారు. బడి ఆవరణలో మొక్కలు నాటించారు. వాన నీటిని ఒడిసిపట్టేలా ఏర్పాట్లు చేసి, సౌర విద్యుత్తు సదుపాయం కల్పించారు. అవార్డ్ (2020, 2022ల్లో), బీయింగ్ హ్యూమన్ క్లాతింగ్- రియల్ హీరోస్ క్యాంపెయిన్ వంటి పలు పురస్కారాలు అందుకున్నారు.

టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ - టీడీపీ శ్రేణులకు గాయాలు

నరసరావుపేట :నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గ్రామ పంచాయతీల నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈనేపథ్యంలో పలువురు టీడీపీ శ్రేణులకు తీవ్రగాయాలయ్యాయి. కొండకావూరు, పమిడిమర్రు, చింతలపాలెం, గురవాయపాలెం గ్రామాలకు సంబంధించి కోటప్పకొండలోని కొండకావూరు సచివాలయంలో అధికారులు నామినేషన్ల స్వీకరణ కేంద్రం ఏర్పాటు చేశారు.కర్రలతో దాడులు : మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొండకావూరు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీకి చెందిన అభ్యర్థి, వార్డు సభ్యులు కేంద్రానికి వచ్చారు. అదే సమయంలో టీడీపీ వర్గీయులు అక్కడే ఉన్నారు. ఈక్రమంలో తాము ముందు వెళ్లాలంటే తామంటూ



ఇరుపార్టీల సభ్యులు వాగ్వాదానికి దిగిన నేపథ్యంలో ఈ ఘర్షణ చోటు చేసుకొని ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకునే వరకు వెళ్లింది. వివాదంలో టీడీపీ వర్గీయులకు చెందిన కారును వైఎస్సార్సీపీ వర్గీయులు ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు ఘటనస్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి ఒక్కొక్కరితో నామినేషన్లు దాఖలు చేయించారు.టీడీపీ వర్గీయులతో వా గ్వాదం : చిన్నతురకపాలెంలో వైఎస్సార్సీపీ వర్గీయులు నామినేషన్ వేసేందుకు కేంద్రానికి వచ్చారు. ఈక్రమంలో టీడీపీ వర్గీయులతో వాగ్వాదం జరిగింది. ఘటనలో టీడీపీ నాయకుడికి తీవ్రగాయాల య్యాయి. అలాగే పెట్లూరివారిపాలెం నుంచి వైఎస్సార్సీపీ మద్దతుదారులు కాకాని గ్రామంలో కేంద్రానికి చేరుకోగా టీడీపీ వర్గీయులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అందరినీ పంపించారు.టీడీపీ శ్రేణులకు తీవ్రంగా గాయ్యాలు : అనంతరం అభ్యర్థితో పాటు మద్దతుదారులను పంపి నామినేషన్లు దాఖలు చేయించారు.అరవింద బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అరవింద బాబు హామీ ఇచ్చారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ.. చర్చించిన అంశాలివే..

ఢిల్లీ, నవంబర్ 17: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.భేటీ సందర్భంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను అమలు చేసే అంశాన్ని



నిర్మలా సీతారామన్ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. ఏపీలో వరుస తుపానులు, ఎల్‌నినో పరిస్థితుల వల్ల జరిగిన నష్టం గురించి కేంద్ర మంత్రి వద్ద ప్రస్తావించారు. అలాగే, ఎల్‌నినో కారణంగా తలెత్తిన సమస్యలనూ వివరించారు. మరోవైపు, అర్నబ్, మురసు తుపాన్ల నష్టానికి సంబంధించిన వివరాలను ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో నష్టపోయిన ఏపీకి ఆర్థికసాయం చేయాలని నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఈ భేటీ అనంతరం సాయంత్రం ఢిల్లీలో ఓ శుభకార్యానికి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ఇంట్లో జరిగే శుభకార్యానికి ఆయన హాజరుకానున్నారు. ఆ తర్వాత ఈరోజు రాత్రికి అమరావతికి తిరుగు ప్రయాణం కానున్నారు.

పూర్తిగా కోలుకున్న రాప్తాడు నిందితుడు.. బుధవారం డిశ్చార్జ్ చేయనున్న వైద్యులు



కర్నూలు, నవంబర్ 17: కోర్టు ఆదేశాల ప్రకారం.. రాప్తాడు కేసు నిందితుడు హేమంత్‌కు నాలుగు రోజులుగా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్యం మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడిని బుధవారం ఉదయం డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు.నిందితుడు హేమంత్‌కు మెరుగైన వైద్యాన్ని అందించామని.. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు తెలిపారు. ?కార్డియాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థో వైద్యుల పర్యవేక్షణలో నిందితుడికి చికిత్స అందించామన్నారు. నిందితుడి బీపీ, పల్స్, ఈసీజీ రిపోర్టులు నార్మల్‌గా ఉన్నాయని వెల్లడించారు. నిందితుడు హేమంత్ పూర్తిగా కోలుకున్న నేపథ్యంలో.. బుధవారం ఉదయం అతడిని డిశ్చార్జ్ చేయనున్నట్లు డా. వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా.. పోలీసులు.. వైద్యుల నివేదికను జడ్జికి సమర్పించిన అనంతరం.. నిందితుడిని అనంతపురానికి తరలించనున్నారు.

అక్వాన్ తుపానుపై సీఎం టెలీకాన్ఫరెన్స్ - అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి:అక్వాన్ తుపాను ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తీరప్రాంత జిల్లాల్లో తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ తుపాను గమనంపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. తుపాను కదలికలు, తీవ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వాయుగుండం గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని అధికారులు సీఎంకు వివరించారు. చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660, విశాఖపట్నానికి 670 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉందన్నారు. దీని తీవ్రతపై సాయంత్రానికి పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. సాయంత్రానికి ఇది తీవ్ర తుపానుగా మారే ప్రమాదం ఉందని ఆర్టీజీఎస్ అధికారులు వెల్లడించారు.ఇటీవల కాలంలో రాష్ట్రాన్ని మూడో తుపాను తాకుతోందని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. విపత్తులు వచ్చాయని భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాటి ప్రభావం ప్రజలపై పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు పంపాలన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది ద్వారా ప్రజలకు నేరుగా సమాచారం అందించాలని సూచించారు.



మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతటి విపత్తు సంభవించినా ఆదుకోవడానికి ప్రభుత్వం ఉందనే భరోసా ప్రజల్లో కల్పించాలని స్పష్టం చేశారు. ఈదురుగాలులకు చెట్లు కూలినా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగినా వెంటనే తొలగించాలన్నారు. తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రియల్ టైమ్‌లో అంచనాలు వేస్తూ రెస్క్యూ ఆపరేషన్, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల కారణంగా చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్లు, ఎస్పీలు హై అలర్ట్ : తుపాను ముప్పు పొంచి ఉన్నందున కలెక్టర్లు, ఎస్పీలు అలర్ట్‌గా ఉండాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఆమె తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందన్నారు. అక్వాన్ తుపాను శుక్రవారం మధ్యాహ్నం నెల్లూరు-తుని మధ్య తీరం దాటే సూచనలున్నాయని వివరించారు. ఎల్లుండి ఉదయానికి ఇది అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే సమిష్టి కృషితో రెండు తుపాన్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని మంత్రి అనిత చెప్పారు. ఈసారి కూడా పక్కా సన్నద్ధతతో ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వం తరఫున పూర్తి భరోసా కల్పించాలన్నారు. రానున్న నాలుగు రోజులు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి కోరారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోతకు వచ్చిన పంటలను కాపాడుకునేలా రైతులకు అధికారుల ద్వారా ముందస్తు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత - 40 మందికి కడుపునొప్పి, వాంతులు

అనంతపురం జిల్లా: గుమ్మగట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తెల్లవారుజామున సుమారు 40 మంది విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు కావడంతో ఆందోళన నెలకొంది. గుమ్మగట్ట కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 279 మంది విద్యార్థినులు ఉండగా, ఈరోజు 263 మంది హాజరయ్యారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో సుమారు 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే గుమ్మగట్ట పీహెచ్?సీ నుంచి వైద్య బృందం పాఠశాలకు చేరుకుని చికిత్స అందించారు. అస్వస్థతకు గురైన వారిలో కొంతమంది విద్యార్థినులను మెరుగైన చికిత్స కోసం గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మిగిలిన విద్యార్థినులకు పాఠశాల ప్రాంగణంలోనే చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతానికి ఎవరికీ తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు



తెలిపారు.ఈ ఘటనకు గల కారణాలపై జిల్లా విద్యాశాఖ అధికారి విచారణకు ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, నిల్వ, వడ్డింపు తదితర అంశాలపై విచారణ చేపట్టారు. జీసీడీవో, ఎంఈవో, ఏపీసీలు పాఠశాలకు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. డీఎంఅండ్?హెచ్?వో కూడా వైద్యులతో మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ తెలిపింది. విద్యార్థినుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు అధికారులు తెలిపారు.విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే : విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు కేజీబీవీని, గుమ్మగట్ట ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యులను ఆదేశించారు. ఆహార కలుషితంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరుపుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో కేజీబీవీలో చదివిస్తున్నారని కానీ ఇలా జరగడం చాలా బాధాకరమని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వారి ఆరోగ్య పరిస్థితులపై చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ఏపీలో పెరిగిన స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ కో-ఆర్డినేటర్ల జీతాలు.. ఎవరికి ఎంతంటే?

అమరావతి:ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలోని కాంట్రాక్టు ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగాల్లో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్ల వేతనాలను 23 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా పెంపుతో జిల్లా కో-ఆర్డినేటర్ల (డీసీ) వేతనం ప్రస్తుతం ఉన్న రూ. 36,000 నుంచి రూ. 44,280కి పెరగనుంది. అదేవిధంగా, అసిస్టెంట్ జిల్లా కో-ఆర్డినేటర్లు (ఏడీసీ), టౌన్ కో-ఆర్డినేటర్ల (టీసీ) జీతం రూ. 27,000 నుంచి రూ. 33,210కి చేరనుంది. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక బాధ్యతలను ఈ కో-ఆర్డినేటర్లు నిర్వర్తిస్తున్నారు. 2020లో కాంట్రాక్టు పద్ధతిలో విధుల్లో చేరిన వీరికి ఇప్పటివరకు వేతన సవరణ జరగలేదు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వీరి విజ్ఞప్తిపై ప్రభుత్వం తాజాగా సానుకూలంగా స్పందించి జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో కో-ఆర్డినేటర్లకు ఆర్థికంగా ఊరట లభించనుంది.

కేజీబీవీ విద్యార్థినులకు అస్వస్థత - 40 మందికి కడుపునొప్పి, వాంతులు

అనంతపురం జిల్లా: గుమ్మగట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తెల్లవారుజామున సుమారు 40 మంది విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు కావడంతో ఆందోళన నెలకొంది. గుమ్మగట్ట కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 279 మంది విద్యార్థినులు ఉండగా, ఈరోజు 263 మంది హాజరయ్యారు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో సుమారు 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే గుమ్మగట్ట పీహెచ్?సీ నుంచి వైద్య బృందం పాఠశాలకు చేరుకుని చికిత్స అందించారు. అస్వస్థతకు గురైన వారిలో కొంతమంది విద్యార్థినులను మెరుగైన చికిత్స కోసం గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మిగిలిన విద్యార్థినులకు పాఠశాల ప్రాంగణంలోనే చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతానికి ఎవరికీ తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు

తెలిపారు.ఈ ఘటనకు గల కారణాలపై జిల్లా విద్యాశాఖ అధికారి విచారణకు ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, నిల్వ, వడ్డింపు తదితర అంశాలపై విచారణ చేపట్టారు. జీసీడీవో, ఎంఈవో, ఏపీసీలు పాఠశాలకు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. డీఎంఅండ్?హెచ్?వో కూడా వైద్యులతో మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ తెలిపింది. విద్యార్థినుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు అధికారులు తెలిపారు.విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే : విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు కేజీబీవీని, గుమ్మగట్ట ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యులను ఆదేశించారు. ఆహార కలుషితంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరుపుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో కేజీబీవీలో చదివిస్తున్నారని కానీ ఇలా జరగడం చాలా బాధాకరమని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వారి ఆరోగ్య పరిస్థితులపై చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ చేశారు.

లోయలో పడిన వాహనాలు 12 మంది మృతి- 20 మందికి పైగా గాయాలు!

ఉత్తరాఖండ్‌లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. తెహ్రీ గర్వాల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు 100 మీటర్ల లోతైన లోయలో పడిపోవడంతో ఎనిమిది మరణించారు. మరో 26 మంది గాయపడ్డారు. అలాగే రుద్రప్రయాగ్ జిల్లాలో సోమవారం రాత్రి బాన్స్‌వాడ-మోహన్‌ఖల్ రహదారిపై ఒక వాహనం లోతైన లోయలో పడిపోవడంతో నలుగురు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు.లోయలో పడిన బస్సుపోలీసులు కథనం ప్రకారం, తెహ్రీ గర్వాల్ జిల్లాలోని మునికీరేతీ పోలీస్ స్టేషన్ పరిధిలో గులర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. హరిద్వార్ నుంచి జోషీమఠ్‌కు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి సుమారు 100 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా, 26 మంది గాయపడినట్లు



సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నరేంద్ర నగర్ సర్కిల్ ఆఫీసర్, మునికీరేతీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహాయక చర్యలను పర్యవేక్షించారు. వారితో పాటు గులర్, శివపురి, వ్యాసి పోలీస్ అవుట్‌పోస్టుల సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్), అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్ బృందాలను కూడా ఘటనా స్థలానికి పంపించారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది లోయలోకి దిగి బాధితులను బయటకు తీసుకొచ్చారు. గాయపడిన వారిని రోడ్డుపైకి తీసుకొచ్చి అంబులెన్స్‌ల ద్వారా ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేశారు.ఈ ప్రమాద ఘటనలో గాయపడిన ప్రయాణికుడు పంకజ్ మాట్లాడుతూ, డ్రైవర్ అతివేగంగా వాహనం నడపడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ప్రయాణికులు రెండు మూడు సార్లు వేగం తగ్గించమని హెచ్చరించినప్పటికీ డ్రైవర్ పట్టించుకోకుండా పూర్తి వేగంతోనే నడిపాడని చెప్పారు. తాను కూడా వేగం తగ్గించమని కోరి, కాసేపు నిద్రపోయానని అన్నాడు. ఆ తర్వాత ప్రమాదానికి ముందు ఏం జరిగిందో తనకు తెలియదని పంకజ్? వివరిం చారు. బస్సులో సుమారు 30 మంది ప్రయా ణికులు ఉన్నారని, తొలుత 20 మంది గాయ పడగా, ఆరుగురు మరణించినట్లు సమాచారం అందిందని ఎస్డీఆర్ఎఫ్ ఇన్‌ఛార్జ్ కవీంద్ర సజ్వాన్ తెలిపారు. తమ బృందాలు నిరంతరా యంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా ఉన్నతాధికారులు, జిల్లా పరిపాలనా అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారని అన్నారు.మరో ప్రమాదంలో నలుగురు మృతిమరోవైపు రుద్రప్రయాగ్ జిల్లాలోనూ సోమవారం రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బాన్స్‌వాడ-మోహన్‌ఖల్ మోటారు రహదారిపై కందారా రోడ్డు సమీపంలో ఓ బొలెరో వాహనం లోతైన లోయలో పడిపోయింది. పోఖరి ప్రాంతం నుంచి రాన్సీ వైపు వెళ్తున్న ఈ వాహనం భత్వారీ-కందారా సమీపంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో నలుగురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో డయల్ 112 ద్వారా పోలీసులకు ప్రమాద సమాచారం అందింది. వాహనంలో తొమ్మిది నుంచి పది మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది.

సోనియాగాంధీ ఆత్మకథపై పీవీ కుమార్తె వాణీదేవి తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ:కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' విడుదలైన నేపథ్యంలో... మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు కుటుంబ సభ్యుల నుంచి తీవ్ర స్పందన వ్యక్తమైంది. పీవీపై సోనియాకు గౌరవమే ఉంటే ఆయన అంత్యక్రియలను దేశ రాజధాని ఢిల్లీలో ఎందుకు నిర్వహించలేదని పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సూటిగా ప్రశ్నించారు."సోనియాగాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' నేను ఇంకా చదవలేదు. కానీ తనకు పీవీతో ఎలాంటి విభేదాలు లేవని, ఆయనంటే ఎంతో గౌరవమని, తన అత్త, మాజీ ప్రధాని ఇందిర, భర్త రాజీవ్‌గాంధీకి అత్యంత ఆప్తుడని సోనియా ఆ పుస్తకంలో నిక్షిప్తం చేసినట్టు మీడియా ద్వారా విన్నాను. కానీ పార్టీకి, గాంధీ కుటుంబానికి సేవచేసిన, దేశ ప్రధానిగా పనిచేసిన పీవీ అంత్యక్రియలను ఢిల్లీలో జరపలేదెందుకు? స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రధానికీ ఇలా జరగలేదు. దీనిని గౌరవంగా భావించాలా? అవమానమని అనుకోవాలా?" అంటూ ఆమె నిలదీశారు. మరోవైపు పీవీ మనవడు, బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ సైతం సోనియా పుస్తకంపై తీవ్రంగా స్పందించారు. ఈ ఆత్మకథ అసత్యాల పుట్ట అని, చారిత్రక తప్పిదాలతో కూడి ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, దేశానికి పీవీ నరసింహారావు అందించిన సేవలను పుస్తకంలో ఉద్దేశపూర్వకంగానే దాటవేశారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులను మాత్రమే పైకి తెస్తూ, పార్టీలోని ఇతర ముఖ్య నేతలను కించపరచడం గాంధీ కుటుంబానికి అలవాటేనని ఆయన పేర్కొన్నారు. తాజా పరిణామాలతో పీవీ పట్ల కాంగ్రెస్ వైఖరిపై రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చ మొదలైంది.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు.. సోనియా గాంధీపై అన్నా హజారే ఆగ్రహం..

మహారాష్ట్ర



2011-12లో దేశవ్యాప్తంగా సంచలన ం సృష్టించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను సామాజిక కార్యకర్త అన్నా హజారే తీవ్రంగా ఖండించారు. హజారే ఉద్యమానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రహస్యంగా మద్దతు ఇచ్చాయని సోనియా గాంధీ తన ఆత్మకథలో పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన హజారే.. ఆ రెండు సంస్థలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తనకు రాజకీయ పార్టీల కంటే దేశం, సమాజ ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో తన ఉద్యమం గురించి చేసిన ప్రస్తావనపై అన్నా హజారే బుధవారం (నవంబర్ 11) మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో స్పందించారు. తనకు బీజేపీతో కానీ, ఆర్ఎస్ఎస్‌తో కానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ సంస్థల కార్యక్రమాల్లో కూడా తాను పాల్గొనలేదని చెప్పారు. తాను చేసే ప్రతి పని సమాజం, దేశ ప్రయోజనాల కోసమేనని, ఏ రాజకీయ పార్టీతోనూ తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. తన ఉద్యమం కారణంగానే 2014లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిందని చెప్పడానికి ఆధారం ఏమిటని సోనియా గాంధీని ప్రశ్నించారు

శబరిమల మండల పూజ ప్రారంభం- తొలిరోజే పోటెత్తిన అయ్యప్ప భక్తులు!

కేరళ:కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల అయ్య ప్ప ఆలయంలో మండల- మకరవిళక్కు తీర్థ యాత్ర సీజన్ ప్రారంభమైంది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచారు. 'స్వామియే శరణం అయ్యప్ప' నామస్మరణలతో శబరిమల కొండ మార్మోగింది. తొలి రోజే వేలాది మంది భక్తులు అయ్యప్ప స్వామి దర్శనం కోసం తరలివచ్చారు. రానున్న రెండు నెలల పాటు కొనసాగే ఈ వార్షిక తీర్థయాత్రకు అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.సోమవారం సాయంత్రం నుంచే ఆలయాల్లో ముందస్తు సంప్రదాయ కార్యక్ర మాలు నిర్వహించారు. మలయాళ క్యాలెండర్ ప్రకారం వృశ్చిక మాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయాన్ని భక్తుల దర్శనార్థం తెరిచారు. కొత్తగా నియమితులైన ప్రధాన అర్చకుడు అరీక్కర సుబ్రమణియన్ శంకరన్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచి



పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అదే సమయంలో మాలికప్పురం ఆలయాన్ని కూడా తెరిచారు. అక్కడ కొత్త ప్రధాన అర్చకుడు ఏ. దామోదరన్ నంబూద్రి పూజలు నిర్వహించారు.దర్శనానికి భారీగా ముందస్తు బుకింగ్స్ఈ ఏడాది యాత్ర ప్రారంభ రోజుల్లోనే భారీ సంఖ్యలో భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. దర్శనం కోసం వర్చువల్ క్యూ విధానంలో ఇప్పటికే 66 వేల మంది ముందస్తు నమోదు చేసుకున్నారు. మరో 14 వేల మంది స్పాట్ బుకింగ్ ద్వారా దర్శనం పొందేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. రోజుకు గరిష్ఠంగా 80 వేల మంది భక్తులకు దర్శనం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు యంత్రాంగం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ముఖ్యంగా ఆలయంలోని 18 పవిత్ర మెట్ల వద్ద భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించడం ప్రధాన సవాలుగా మారింది. నిమిషానికి సుమారు 75 మంది భక్తులు మెట్లు ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నారు.స్పాట్ బుకింగ్‌కు ప్రత్యేక కేంద్రాలుఆన్‌లైన్‌లో దర్శనం కోసం నమోదు చేసుకోని భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో స్పాట్ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రధాన బేస్ క్యాంప్ నీలక్కల్‌తో పాటు ఎరుమేలి, వండిపెరియార్ సమీపంలోని సత్రం ప్రాంతాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే పంపా వద్ద స్పాట్ బుకింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. అక్కడ బుకింగ్ సౌకర్యం కల్పిస్తే నదీ తీరంలోని యాత్రికుల కేంద్రంలో రద్దీ పెరిగే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందువల్ల ఆన్‌లైన్‌లో టికెట్లు పొందని భక్తులు ఆలయానికి బయలుదేరే ముందే నిర్దేశిత కేంద్రాల్లో స్పాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.రద్దీ నియంత్రణకు ఏఐ కెమెరాలుయాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు పలు చర్యలు చేపట్టింది. ఆలయ పరిసరాల్లో మెరుగైన లైటింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, భక్తుల రాకపోకల క్రమబద్ధీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నీలక్కల్ వాహనాల పార్కింగ్ ప్రాంతం నుంచి భక్తుల కదలికలను పర్యవేక్షించేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.

మోదీ చాలా 'టఫ్ మ్యాన్' క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు

మనీలా:మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్ క్వాడ్ సమా వేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు 85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్ సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'టఫ్ మ్యాన్' (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ 'టఫ్ నెగోషియేటర్',



తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు. భవిష్యత్ సాంకేతికతకు దిశానిర్దేశం చేసేందుకు 85 మిలియన్ డాలర్ల నిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్సిలరేటర్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సముద్ర జలాల్లో నియంత్రణ సామర్థ్యాలను పెంచేందుకు నాలుగు దేశాలు కలిసి త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఉత్పత్తిని పెంచడంలో అమెరికాతో పాటు భారత్, జపాన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాబోయే 10 నెలల్లో తమకు అవసరమైన అన్ని వనరులు సమకూరుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.చైనా పర్యటనలో భాగంగా జిన్‌పింగ్, పుతిన్‌లతో త్రైపాక్షిక అణు చర్చలు జరిపి ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ఉత్తర కొరియా అధినేతనిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీకి అవకాశం ఉందని, ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా గట్టి నిఘా ఉంచామని తెలిపారు. మరోవైపు, ఎన్విడియా జాతీయ భద్రతా ప్రతిపాదనను స్వాగతిస్తూనే, ఇటీవల రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్ తిరిగి కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపడితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

3 వారాల డెడ్‌లైన్.. కేజ్రీ టీమ్‌కు ఢిల్లీ హైకోర్టు వార్నింగ్



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన ఇతర నేతలకు ఇవాళ ఢిల్లీ హైకోర్టు వార్నింగ్ ఇచ్చింది. నేరపూరిత కోర్టు ధిక్కరణ కేసులో స్పందించకపోవడం పట్ల కోర్టు సీరియస్ అయ్యింది. మరింత జాప్యం జరిగితే ఊరుకునేది లేదని కోర్టు తన వార్నింగ్‌లో పేర్కొన్నది. జస్టిస్ స్వరణ కాంత శర్మపై సోషల్ మీడియాలో ఆప్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ కేసు వాదనల సమయంలో జస్టిస్ శర్మను టార్గెట్ చేస్తూ ఆప్ నేతలు పోస్టులు పెట్టారు. అయితే ఆ అంశంలో ఆప్ నేతలపై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది.తన తాజా ఉత్తర్వుల్లో మరో మూడు వారాల్లోగా ఆప్ నేతలు వివరణ ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు పేర్కొన్నది. కోర్టును సరదా తీసుకుంటున్నారని ఆప్ నేతలను ఢిల్లీ హైకోర్టు తప్పుపట్టింది. మూడు వారాల్లోగా వివరణ ఇవ్వకుంటే, కేసును ఆటోమెటిక్‌గా క్లోజ్ చేస్తామని కోర్టు చెప్పింది. ఆప్ నేతలు ఆ కేసులో స్పందించే హక్కును కోల్పోతారని కోర్టు వెల్లడించింది.

యూపీలో 13.58 కోట్ల మంది ఓటర్లు.. ఎస్ఎస్ఆర్‌లో అదనంగా 18 లక్షల మంది

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో 13.58 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. దీంట్లో 6.20 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా తెలిపారు. 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇవాళ యూపీ ఎన్నికల జాబితా డ్రాఫ్ట్‌ను రిలీజ్ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో యూపీలో సర్ ప్రక్రియ నిర్వహించారు. అయితే తాజాగా స్పెషల్ సమ్మరీ రివిజన్ పేరుతో మరోసారి ఓటర్లను లెక్కింది. సర్‌తో పోలిస్తే ఎస్ఎస్ఆర్‌లో 18



లక్షల మంది ఓటర్లు అధికంగా ఉన్నట్లు ఎన్నికల సంఘం ఆఫీసర్ తెలిపారు. లక్నోలోని లోక్‌భవన్‌లో మీడియాను ఉద్దేశించి రిన్వా మాట్లాడారు. ఎస్ఎస్ఆర్ డ్రాఫ్ట్‌లో సుమారు 13,58,68,905 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంట్లో 7,38,58,510 మంది పురుషులు, 6,20,06,353 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు తెలిసింది. థార్డ్ జెండర్ ఓటర్లు 4042 ఓటర్లు ఉన్నారు. అయితే తుది ఎన్నికల జాబితాను జనవరి 4వ తేదీన ప్రకటించనున్నారు.

'ఆంక్షలు విధించడం వల్ల సమస్య పరిష్కారం కాదు'- వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దీపావళి వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం ఆంక్షలు విధించడం వల్లే కాలుష్య సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పండుగల సమయంలో పాటించే ఆచారాలు, పద్ధతులను కూడా పరిశీలించాలని సూచించింది. దిల్లీ వాయు కాలుష్యంపై సుమోటోగా విచారణ జరుపుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. కాలుష్య సంక్షోభానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను నిందించవద్దని హెచ్చరించింది.దిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలే ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. నగరంలో పెరుగుతున్న



ట్రాఫిక్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీని గాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ప్రాంతాలతో కలిపే రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని ధర్మాసనం ప్రస్తావించింది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల రకాలను పరిశీలిస్తే కాలుష్యానికి ప్రధాన కారణం అర్థమవుతుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. "మనం మాట్లాడుతూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రకటనలు, సూచనలు చేస్తుంటాం. కానీ అసలు విషయం ఏమిటంటే ఏక్యూఐ ఇప్పటికే 400కి చేరువలో ఉంది" అని ఆయన అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.కాలుష్య నియంత్రణ చర్యల విషయంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. రోడ్లపై ఆధారపడి జీవనోపాధి పొందే పేద ప్రజలే కాలుష్య సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ముఖ్యంగా పండుగల సమయంలోనే అనేకమందికి ఉపాధి లభిస్తుందని గుర్తుచేసింది. అందువల్ల కాలుష్య నియంత్రణ పేరుతో పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది.పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహనపంట గడ్డిని కాల్చడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడానికి బదులుగా యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని పేర్కొంది. పంట వ్యర్థాలను కాల్చడం వెనుక ఉన్న ఆర్థిక అంశాలను రైతులకు వివరించాలని తెలిపింది. ప్రత్యామ్నాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తే రైతులు పంట వ్యర్థాలను కాల్చడం మానుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది.

వెండి ముసుగులో అల్యూమినియం దందా!

- చార్మినార్ పరిసరాల్లో నకిలీ వెండి వర్క్ తయారీ కేంద్రాల గుట్టురట్టు
- నాలుగు అక్రమ తయారీ కేంద్రాలపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు.. భారీగా నకిలీ వెండి ఆకులు, అల్యూమినియం రేకులు, కల్తీ పదార్థాలు స్వాధీనం
- స్వీట్లు, పాన్‌లలో నకిలీ వెండి వినియోగం.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న అక్రమ వ్యాపారులు





హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :ప్రజలు తినే స్వీట్లు, పాన్‌లపై మెరిసే వెండి పూత వెనుక అసలు బాగోతం బయటపడింది. స్వచ్ఛమైన వెండితో తయారు చేయాల్సిన తినదగిన వెండి వర్క్ స్థానంలో చౌకైన అల్యూమినియం రేకులను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్న నాలుగు అక్రమ తయారీ కేంద్రాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝళిపించారు. చార్మినార్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో నాలుగు తయారీ కేంద్రాలను గుర్తించి, భారీ మొత్తంలో నకిలీ వెండి ఆకులు, అల్యూమినియం రేకులు, కల్తీ పదార్థాలు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు నవంబర్ 17న కమిషనర్ టాస్క్‌ఫోర్స్ బృందాలు స్థానిక పోలీసులతో కలిసి చార్మినార్, పంచ్ మహల్లా, ఫలక్‌నుమా పరిసర ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించాయి. ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా నకిలీ వెండి వర్క్ తయారు చేసి విక్రయిస్తున్న నాలుగు కేంద్రాలను గుర్తించారు.

★ నాలుగు కేంద్రాలపై కేసులు నమోదు

చార్మినార్ బస్‌స్టాండ్ సమీపంలోని మక్కా మసీదు పక్కన ఉన్న ఇత్తెహాద్ వర్క్ షాప్ నిర్వాహకుడు మహమ్మద్ అక్బర్, పంచ్ మహల్లాలోని యూటీఏ సిల్వర్ లీఫ్స్ నిర్వాహకుడు మహమ్మద్ వలీ ఉద్దీన్, చార్మినార్ బస్‌స్టాప్ ఎదురుగా ఉన్న ఎం.ఏ. మెట్రో వర్క్ షాప్ నిర్వాహకుడు మహమ్మద్ షరీఫ్, ఫలక్‌నుమా బీబీకా చష్మా ప్రాంతంలోని తారా యూనిట్ నిర్వాహకుడు మహమ్మద్ జలీల్ ఖాన్‌లకు చెందిన కేంద్రాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 233/2026, హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌లో 349/2026, మొగల్‌పురా పోలీస్ స్టేషన్‌లో 290/2026, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో 552/2026 నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 318(4), 110 కింద కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

★ భారీగా నకిలీ వెండి రేకులు స్వాధీనం

దాడుల్లో 49 కట్టల నకిలీ వెండి ఆకులు (అల్యూమినియం రేకులు), 10 కిలోల అల్యూమినియం రేకుల పొడి, అదనంగా వివిధ పరిమాణాల్లో ప్యాక్ చేసిన వెండి పొడి, ఒక కిలో నకిలీ వెండి పూత పూసిన చక్కెర గుళికలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు 30 కిలోల కంటే ఎక్కువ కియ్యామ్, 50 కిలోల పొగాకు, టాల్కమ్ పౌడర్, 50 ఫ్లేవర్డ్ పాన్ చట్నీ సీసాలు, జంతు చర్మపు షీట్లతో కూడిన ఐదు పుస్తకాలు, సుమారు 10 లీటర్ల గ్లూకోజ్, 40 కిలోల మొక్కజొన్న పిండి కూడా పట్టుబడ్డాయి. నకిలీ ఉత్పత్తుల తయారీకి ఉపయోగిస్తున్న మిక్సర్ గ్రైండర్, పొడవైన మిక్సర్, ప్యాకింగ్ యంత్రం, తూకం యంత్రం, గ్యాస్ సిలిండర్, గ్యాస్ స్టవ్ తదితర పరికరాలను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

★ కాజు కట్లీ నుంచి స్వీట్ పాన్ వరకు నకిలీ వెండి!

నిందితులు అసలు వెండికి బదులుగా తక్కువ ధరకు లభించే అల్యూమినియంను ఉపయోగించి వెండి వర్క్, వెండి రేకులు తయారు చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఎలాంటి చెల్లుబాటు అయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి లేకుండానే ఈ తయారీ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. తయారుచేసిన నకిలీ వెండి ఆకులను కాజు కట్లీ, కాజు రోల్స్, చమ్‌చమ్ వంటి స్వీట్ల తయారీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు, అల్యూమినియం పూత పూసిన చక్కెర గుళికలను కేకులు, బేకరీ ఉత్పత్తులపై అలంకరణ కోసం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఉత్తరప్రదేశ్ నుంచి అల్యూమినియం రేకులను తెప్పించి జర్దా, కియ్యామ్, వివిధ రకాల పాన్‌ల తయారీలో అసలు వెండి రేకులకు బదులుగా వినియోగిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో డిమాండ్ పెరిగినప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా ముడిసరుకును తెప్పించి తెలంగాణలోని స్వీట్ షాపులు, బేకరీలు, పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

★ ప్రజల ఆరోగ్యానికి ముప్పు..



అధికారుల హెచ్చరిక

ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం తినదగిన వెండి వర్క్‌లో కనీసం 999/1000 అంటే 99.9 శాతం స్వచ్ఛమైన వెండి ఉండాలి. తయారీ ప్రక్రియలో జంతు మూలాలకు చెందిన పదార్థాలను ఉపయోగించకూడదు. నిబంధనలకు విరుద్ధంగా అల్యూమినియంతో తయారు చేసిన ఉత్పత్తులను ఆహార పదార్థాల్లో వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యంగా మూత్రపిండాలు, నాడీ వ్యవస్థ, ఎముకలు, జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

★ నకిలీ వెండిని ఎలా గుర్తించాలి?

నకిలీ వెండి వర్క్‌ను ప్రాథమికంగా గుర్తించేందుకు కొన్ని పరీక్షలు ఉన్నాయని పోలీసులు వివరించారు. వెండిని సున్నితంగా రుద్దినప్పుడు అది సూక్ష్మమైన కణాలుగా విడిపోతుందని, అల్యూమినియం రేకులు ముడుచుకోవడం లేదా చిన్న ఉండలుగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే ఇవి ప్రాథమిక పరీక్షలు మాత్రమేనని, అసలైన నిర్ధారణకు ప్రయోగశాల పరీక్షలు తప్పనిసరి అని స్పష్టం చేశారు.ఈ ఆపరేషన్‌ను హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ ఎన్. రంజిత్ కుమార్ గౌడ్, ఎస్ఐలు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోస్టర్ల చెత్తకు చెక్..
పోస్టర్ ఫ్రీ సైబరాబాద్‌కు శ్రీకారం!

- గాజులరామారం సర్కిల్‌లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్
- షాపూర్‌నగర్ నుంచి సూరారం వరకు అనధికారిక పోస్టర్ల తొలగింపు.. విద్యుత్ స్తంభాలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక దృష్టి



కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :సైబరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన పది రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో మంగళవారం ‘పోస్టర్ ఫ్రీ సైబరాబాద్’ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని షాపూర్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి సూరారం ఎక్స్‌రోడ్ వరకు, గాజులరామారం ప్రధాన రహదారిపై ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రహదారుల వెంట, విద్యుత్ స్తంభాలపై, బహిరంగ ప్రదేశాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన పోస్టర్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు.నగర సౌందర్యాన్ని దెబ్బతీస్తున్న అనధికారిక పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలను అరికట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, వివిధ సంస్థల నిర్వాహకులు అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, నగర పరిశుభ్రతకు మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు. వెంకట్ రాములు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌డబ్ల్యూఎం) నిఖిల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ స్వాతి, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల భూమికి కంచె.. కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్నవారికి గుబులు!

- గాజులరామారం సర్వే నంబర్ 307లో 87.25 గుంటల భూమికి రక్షణ!
- సైబరాబాద్ కమిషనరేట్ ఆదేశాలతో రంగంలోకి సీఐ, ఎస్ఐ.. సిబ్బందితో ఫెన్సింగ్ పనులు ముమ్మరం!
- పీపుల్స్ న్యూస్ కథనాలతో కదిలిన పోలీస్ యంత్రాంగం.. ప్రభుత్వ భూమి చుట్టూ రక్షణ కంచె!





కుత్బుల్లాపూర్: నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :గాజులరామారం సర్వే నంబర్ 307లో పోలీస్ ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్స్‌కు చెందిన 87.25 గుంటల ప్రభుత్వ భూమికి ఎట్టకేలకు రక్షణ లభిస్తోంది. ఈ భూమి కబ్జా ముప్పులో ఉందంటూ పీపుల్స్ న్యూస్ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ (సీఐ), ఎస్ఐ తమ సిబ్బందితో నేరుగా రంగంలోకి దిగి భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

ఇప్పటివరకు ఈ భూమి కబ్జా వ్యవహారంలో రాజు, రాజేంద్రతో పాటు మరో వ్యక్తి పేర్లు స్థానికంగా చర్చకు వచ్చాయి. పోలీసుల భూమికే కంచె నిర్మించాల్సిన పరిస్థితి రావడం ఆక్రమణల ముప్పు తీవ్రతను తెలియజేస్తోంది. తాజాగా పోలీసుల పర్యవేక్షణలో ఫెన్సింగ్ పనులు చేపట్టడంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించాలనుకునే ప్రయత్నాలకు అడ్డుకట్ట పడనుంది.కబ్జా ప్రయత్నాల వెనుక ఉన్నదెవరు? రాజు, రాజేంద్ర పాత్ర ఏమిటి? అనే అంశాలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలి. ఫెన్సింగ్ పనులతోనే బాధ్యత ముగించకుండా 87.25 గుంటల భూమికి శాశ్వత రక్షణ కల్పించాలి. ప్రభుత్వ భూమిపై కన్నేసే వారికి చట్టం ముందు సమాధానం చెప్పే పరిస్థితి తీసుకురావాలి.

మైలార్‌దేవ్‌పల్లిలో భారీ పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి!



- రూ.9.30 లక్షల నగదు స్వాధీనం.. నిర్వాహకుడు సహా ఆరుగురు అరెస్ట్
- పోలీసుల కంటపడకుండా ఫామ్‌హౌస్ చుట్టూ ముళ్ల కంచె.. సీసీ కెమెరాలు, కాపలాగా కుక్కలు, సమాచార నిఘా!
- మరో ముగ్గురు పరారీ.. నిర్వాహకుడు ఖదీర్ ఖాన్‌పై గతంలోనూ పలు కేసులు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబరు 17 (పీపుల్స్ న్యూస్) :నగరంలో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న భారీ పేకాట స్థావరంపై కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ రాజేంద్రనగర్ జోన్ బృందం, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట నిర్వహిస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి రూ. 9,30,620 నగదుతో పాటు మొత్తం రూ.9,90,620 విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు పోలీసులకు చిక్కకుండా పరారయ్యారు.

★పోలీసుల కంటపడకుండా పక్కా ఏర్పాట్లు!

పట్టేపల్లి--గుంటల షాబాబా పహాడ్, నదీమ్ కాలనీలోని ప్లాట్ నంబర్లు 73, 74లో ఈ పేకాట స్థావరాన్ని ఏర్పాటు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. స్థావరం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, స్టెయిన్‌లెస్ స్టీల్ ముళ్ల తీగలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారాల వద్ద కుక్కల కోసం ప్రత్యేక ఎన్‌క్లోజర్లు నిర్మించారు. అంతటితో ఆగకుండా పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫామ్‌హౌస్‌కు వెళ్లే మార్గాల్లో సమాచారదారులను నియమించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల కదలికలను ముందుగానే పసిగట్టి సమాచారం చేరవేసేలా ఈ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. బయటివారికి లోపల జరిగే వ్యవహారాలు కనిపించకుండా పేకాట కార్యకలాపాలను రహస్యంగా నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.

★ఆటకు నిర్వాహకుడు.. ప్రతి ఆటపై కమీషన్!

ప్రధాన నిర్వాహకుడిగా ఖదీర్ ఖాన్ అలియాస్ సిక్కా ఖదీర్ వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రతి ఆటపై కమీషన్ వసూలు చేస్తూ పేకాట నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అతడికి మరో నిర్వాహకుడు సహకరిస్తున్నట్లు గుర్తించారు. ఈ దాడిలో ఖదీర్ ఖాన్‌తో పాటు మరో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

★ఖదీర్‌పై గతంలోనూ తొమ్మిది కేసులు!

ప్రధాన నిర్వాహకుడైన ఖదీర్ ఖాన్‌పై గతంలో వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనం, జూదం, దాడి, బెదిరింపులకు సంబంధించిన తొమ్మిది కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన నిందితుల వివరాలను కూడా పోలీసులు నమోదు చేశారు.

★స్వాధీనం చేసుకున్న వస్తువులు:

- నగదు: రూ.9,30,620
- సెల్‌ఫోన్లు: 6
- పేక ముక్కల సెట్లు: 6
- మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ: రూ.9,90,620

★మరో ముగ్గురు పరారీలో..

ఈ కేసులో షీలా (సహ నిర్వాహకురాలు), మీర్జా, యూసుఫ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన ఆరుగురిని, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.

★అక్రమ జూదంపై సమాచారం ఇవ్వండి

నగరంలో ఎక్కడైనా అక్రమ పేకాట, అండర్ బహార్ వంటి జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే డయల్ 112 లేదా హైదరాబాద్ సిటీ పోలీసుల హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ దాడి వివరాలను రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల అదనపు డీసీపీ వెల్లడించారు.

దుమ్ము దుమారం.. వాహనదారుల ఆరోగ్యంతో చెలగాటం!

- దుండిగల్--బాచుపల్లి రహదారిపై బరంపేట్ సమీపంలో రోడ్డు పనులు.. గాలిలో కలుస్తున్న దుమ్ముతో ప్రజలకు అనారోగ్య ముప్పు!
- అభివృద్ధి పనుల పేరుతో ప్రజలకు దుమ్ము కష్టాలు.. కనీసం నీళ్లు చల్లే చర్యలైనా లేవా? అధికారుల పర్యవేక్షణ ఏది?





కుత్బుల్లాపూర్ : నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :దుండిగల్ నుంచి బాచుపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో బరంపేట్ సమీపంలో జరుగుతున్న రోడ్డు పనులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. రహదారిపై పనులు కొనసాగుతుండటంతో పెద్దఎత్తున దుమ్ము లేచి పరిసర ప్రాంతాలను కమ్మేస్తోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఈ దుమ్ము దెబ్బకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న ప్రయాణికులు సైతం దుమ్ము బారిన పడుతున్నారు.రోడ్డు పనులు చేపట్టడం అభివృద్ధిలో భాగమే.. కానీ ఆ పనుల సమయంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులకు, సంబంధిత నిర్మాణ సంస్థలకు లేదా? దుమ్ము నియంత్రణకు నిరంతరం నీటిని చల్లడం, తగిన భద్రతా చర్యలు చేపట్టడం కనీస బాధ్యత కాదా? ప్రజలు అనారోగ్యానికి గురయ్యే వరకు అధికారులు వేచి చూస్తారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

★ద్విచక్ర వాహనదారులకు హెచ్చరిక!

ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా వెనుక కూర్చునే ప్రయాణికులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలి. సాధ్యమైనంత వరకు కళ్ల రక్షణకు కళ్లద్దాలు ఉపయోగించాలి. నిర్లక్ష్యంగా ప్రయాణిస్తే దుమ్ము కారణంగా శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, కంటి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

★అధికారులకు ప్రజల ప్రశ్నలు:

రోడ్డు పనులు జరుగుతున్నప్పుడు దుమ్ము నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎవరిది? వాహనదారుల ఆరోగ్య భద్రతను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై తరచూ నీటిని చల్లేలా, దుమ్ము వ్యాప్తిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలి.

కార్తికంలో ఉపవాసం, చన్నీళ్ల స్నానం అవసరమా? - "పరాశర స్మృతి" ఏం చెప్తోందంటే!



కార్తిక మాసంలో చన్నీటి స్నానం సహా కఠిన ఉపవాస నియమాలు పాటిస్తుంటారు. ఇలాంటి నియమాలు ఆరోగ్య రీత్యా అందరికీ సరికావంటున్నారు పండితులు. అంతే కాదు! హిందూ ధర్మం మానవతా దృక్పథానికి, ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు శరీరాన్ని కష్టపెట్టుకోవడం ధర్మం కాదని, ప్రత్యామ్నాయాల ద్వారా మానసిక ప్రశాంతతను, ఆచార నిష్టను కాపాడుకోవచ్చని గ్రంథాలు నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు.

గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు బాధితులు అతి చల్లని నీటితో తలస్నానం చేయడం, కఠినమైన ఉపవాసాలు ఉండటం ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను తీసుకొస్తుంది. ఏ ఒక్కరూ అనారోగ్యంతో బాధపడుతూ కఠినమైన ఆచారాలను పాటించాల్సిన అవసరం లేదని, ఆరోగ్యం క్షీణించినప్పుడు శరీర తత్వానికి తగిన ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించవచ్చని మన ధర్మశాస్త్రాలు (పరాశర స్మృతి, ధర్మసింధు) స్పష్టం చేశాయి.

చల్లని నీటి తలస్నానం – ఆరోగ్య ప్రమాదాలు

అతి చల్లని నీటిని ఒక్కసారిగా తలపై పోసుకోవడం వల్ల శరీరంలో 'కోల్డ్ షాక్ రెస్పాన్స్' కలుగుతుంది. చల్లని నీరు తగలగానే శరీర ఉష్ణోగ్రతను కాపాడుకోవడానికి రక్తనాళాలు ఒక్కసారిగా కుంచించుకుపోతాయి. దీనివల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడానికి తీవ్రమైన ఒత్తిడి కలుగుతుంది.

అధిక రక్తపోటు, గుండెపోటు ముప్పున్న వారిలో రక్తపోటు ఆకస్మికంగా పెరిగి, గుండెపోటు లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. తలస్నానానికి గోరువెచ్చని, లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటినే వాడాలని ఆయుర్వేదం చెప్తోంది. అతి చల్లని నీటిని తలపై పోసుకోవడం వల్ల కఫ, వాత దోషాలు ప్రకోపించి నాడీ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుందని పేర్కొంటున్నారు.

కఠిన ఉపవాసాల వల్ల కలిగే ప్రమాదాలు

ఉపవాసం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకర స్థాయికి పడిపోయే అవకాశం ఉంది. కళ్లు తిరగడం, చెమటలు పట్టడం, స్పృహ కోల్పోవడంతో పాటు కిడ్నీలపై భారానికి దారితీస్తుంది. ఉదయం, రాత్రి వేళల్లో తప్పనిసరిగా వేసుకోవాల్సిన గుండె, బీపీ, షుగర్ మందులను ఖాళీ కడుపుతో వేసుకోవడం లేదా మానేయడం ప్రాణాంతకం కావచ్చు.

మినహాయింపులు, ప్రత్యామ్నాయాలు

మన శాస్త్రాలు శరీరాన్ని దైవ నిలయంగా భావిస్తాయి. అందుకే ధర్మాన్ని ఆచరించడానికి ఆరోగ్యకరమైన శరీరమే మొదటి సాధనం అని కాళిదాసు, ధర్మశాస్త్రాలు పేర్కొన్నాయి.

చల్లని నీటి తలస్నానం :

అనారోగ్యం, వృద్ధాప్యంలో ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేయవచ్చని ధర్మసింధు, నిర్ణయసింధు గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అసలు స్నానమే చేయలేని స్థితిలో ఉంటే ప్రోక్షణ స్నానం చేయాలి. లేదా తడి వస్త్రంతో శరీరాన్ని తుడుచుకోవాలి.

ఆకలికి తట్టుకోలేని రోగులు, వృద్ధులు పాలు, పండ్లు, మజ్జిగ, లేదా తేలికపాటి సాత్వికాహారం తీసుకోవచ్చు. సగ్గుబియ్యం, కొబ్బరి నీళ్లు తీసుకుంటూ ఉపవాస దీక్షను కొనసాగించవచ్చు. ప్రాణరక్షణ కోసం తీసుకునే ఔషధాలు ఉపవాస భంగాన్ని కలిగించవని శాస్త్రాలు చెబుతున్నాయి.

శాస్త్రాలు వివరించిన పంచ స్నానాలు :

మంత్ర స్నానం : శరీరంపై నీటిని నేరుగా పోసుకోలేని స్థితిలో, మంచంపై ఉన్నవారికి లేదా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడేవారికి ఇది వర్తిస్తుంది.కాయక స్నానం / భస్మ స్నానం : స్వచ్ఛమైన గోమయం లేదా యజ్ఞశాలలోని పవిత్ర విభూదిని (భస్మాన్ని) మంత్రపూర్వకంగా శరీరమంతా పూసుకొని, ఆపై పొడి వస్త్రంతో శరీరాన్ని శుభ్రంగా తుడుచుకోవాలి.జల స్నానం : ఆయుర్వేద, ధర్మశాస్త్ర నిబంధనల ప్రకారం రోగగ్రస్తులు వేడి నీటితో స్నానం చేయడం వల్ల కఫ, వాత దోషాలు శాంతించి శరీరం తేలికపడుతుంది.మానసిక స్నానం : పూర్తిగా మంచం పట్టినవారు, కదల్లేని స్థితిలో ఉన్న దీర్ఘకాలిక రోగులు భగవంతుడిని తలచుకుంటూ దివ్యమైన జ్ఞాన గంగలో తన మనసును ముంచెత్తడమే 'మానసిక స్నానం'. గాయత్రీ స్నానం : సంధ్యా సమయాలలో గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ ఆచరించే పద్ధతి.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధురోగులు భగవంతుడిని తలచుకుంటూ దివ్యమైన జ్ఞాన గంగలో తన మనసును ముంచెత్తడనిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

మీ బెస్ట్ ఫ్రెండ్‌తో "బ్రేకప్" అయ్యిందా? - ఇలా చేస్తే ఆ పెయిన్ నుంచి బయటపడొచ్చు!



బ్రేకప్" ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది లవర్స్. కానీ చిన్నప్పటి నుంచి మనతోటి ఉండి, మనకు వెన్నుముకగా నిలిచిన ప్రాణ స్నేహితుడితో విడిపోవడం కూడా బ్రేకప్పే. పరిస్థితులు, అనుమానాలు, అపార్థాలు ఇలా కారణాలు ఏవైనా స్నేహితుల మధ్య దూరం కలిగించే బాధ వర్ణనాతీతం. లవ్? బ్రేకప్? కంటే ఫ్రెండ్స్? మధ్యలో ఏర్పడే బ్రేకప్? చాలా బాధకలిగిస్తుంది. ప్రేమలో విఫలమైతే ఓదార్చడానికి స్నేహితులు ఉంటారు. మరి ఫ్రెండిషిప్?లోనే బ్రేకప్? ఏర్పడితే దాని నుంచి బయటపడటం అంత సులువు కాదు. అయితే కొన్ని చిట్కాలు ఈ బాధ నుంచి విముక్తి కలిగిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.రియలైజ్ అవ్వాలి: బ్రేకప్ అయ్యిందని బాధపడుతూ కూర్చుంటే సమస్య తీరదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. స్నేహ బంధం విడిపోవడానికి అసలు కారణమేంటో గుర్తించాలంటున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరూ విడిపోవడానికి తప్పు మీదా లేదంటే మీ ఫ్రెండ్‌దా అనే విషయం ముందుగా తెలుసుకోవాలంటున్నారు. ఆ తర్వాత తప్పు మీవైపు ఉంటే క్షమాపణ కోరి, బంధవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించుకోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం ధాన్ని తిరిగి నిలబెట్టుకోవడం మంచిదంటున్నారు. అలాకాకుండా తప్పు తనవైపు ఉండి.. మీ నుంచి విడిపోదామనే కోరుకుంటే మాత్రం బతిమాలాల్సిన పని లేదంటున్నారు నిపుణులు. ఈ విషయాన్ని గ్రహించి మనసుకు . ఫలితంగా బాధను దూరం చేసుకుని సంతోషంగా ఉండొచ్చని చెబుతున్నారు.వాటిని డిలీట్ చేయండి: ఎంత మర్చిపోదామనుకున్నా, ఎంత వద్దనుకున్నా వాళ్లతో గడిపిన జ్ఞాపకాలన్నీ గుర్తుకు రావడం సహజం. ఇలాంటప్పుడు చాలా మంది ఆ జ్ఞాపకాల తాలూకు ఫొటోలు, వీడియోలు చూస్తుంటారు. అయితే దీనివల్ల బాధ రెట్టింపవడం తప్ప మరే ప్రయోజనం లేదంటున్నారు నిపుణులు. అందుకే వాటిని ఇంకా అట్టే పెట్టుకోకుండా డిలీట్? చేయడం వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. అలాగే మనసుకు బాధ కలిగినప్పుడు ఒంటరిగా ఉండకుండా మీ ఇంట్లో వాళ్లతో బాధను పంచుకోవడం, వాళ్లతో కాస్త సమయం గడపడం వంటివి చేస్తే కుంగిపోకుండా జాగ్రత్తపడచ్చని.. తద్వారా ఆ బాధను త్వరగా మర్చిపోయే అవకాశాలూ ఎక్కువుంటాయని చెబుతున్నారు.ఇవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించుకోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం చక్కటి ఔషధం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీని వల్ల శరీరంలో ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై మానసిక ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు.

ఫ్రెండ్‌షిప్‌లో ఒక్కసారి విడిపోయినంత నుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గత స్నేహంలో మీ తప్పులేవైనా ఉంటే సరిదిద్దుకొని, మరోసారి అవి రిపీట్? కాకుండా చూసుకోవడం మంచిదంటున్నారు. అలాగే పూర్వపు చేదు అనుభవాల గురించి మీ కొత్త స్నేహితులతో చెప్పడమూ తప్పు కాదని వివరిస్తున్నారు. నిజానికి ఈ పారదర్శకత ఇద్దరి మధ్య స్నేహాన్ని మరింత దగ్గర చేస్తుందని, మీ గురించి వారికి చెప్పకనే చెబుతుందంటున్నారు. చివరగా ఇన్ని చేసినా ఫ్రెండ్‌కి దూరమైన బాధ నుంచి బయటపడలేకపోతున్నా, గత జ్ఞాపకాలు గుర్తొచ్చి మళ్లీ ఒత్తిడిలోకి కూరుకుపోతున్నా, మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం అవసరం అని సూచిస్తున్నారు.

పిక్సెల్ డ్రాప్ రోల్‌అవుట్: ఇప్పుడు పిక్సెల్ 10 పరికరాలలోనూ జెమిని ఇంటెలిజెన్స్!



టెక్ దిగ్గజం గూగుల్ తన పిక్సెల్ (ూఅఇవశ్రీ) వినియోగదారుల కోసం నవంబర్ 2026 'పిక్సెల్ డ్రాప్' (ూఅఇవశ్రీ ణతీశీజూ) ఫీచర్ అప్‌డేట్‌ను రోల్ అవుట్ చేయడం ప్రారంభించింది. ఈ తాజా అప్‌డేట్ ద్వారా అర్హత కలిగిన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లకు పలు సరికొత్త ఫీచర్లు అందుబాటులోకి రానున్నాయి.

ముఖ్యంగా ఇంతకుముందు పిక్సెల్ 11 సిరీస్‌కే పరిమితమైన గూగుల్ అధునాతన 'జెమిని ఇంటెలిజెన్స్' ఇప్పుడు ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ 10 పరికరాలలో అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు కాల్ స్క్రీన్ (ఙుశ్రీశ్రీ ూఎతీవవఅ), అలాగే వాయిస్ టైపింగ్ ఫీచర్లను కూడా సంస్థ మరింత మెరుగుపరిచింది. ప్రస్తుతం ఈ సదుపాయం అమెరికా (ఖూ)లోని కొన్ని పిక్సెల్ 11 సిరీస్ డివైజ్‌లలో అందుబాటులో ఉంది. త్వరలోనే దీన్ని పిక్సెల్ వాచ్ 4, పిక్సెల్ వాచ్ 5 మోడళ్లకు కూడా తీసుకురానున్నారు.మరోవైపు, ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో పాటు గూగుల్ తన వినియోగదారులకు మరో కీలక ప్రకటన చేసింది. సంస్థ రూపొందించిన మొట్టమొదటి ఐటమ్ ట్రాకర్ 'పిక్సెల్ ట్యాగ్' ఇప్పుడు కొనుగోలుకు అందుబాటులో ఉన్నట్లు అధికారికంగా ధృవీకరించింది. పోగొట్టుకున్న వస్తువులను సులభంగా గుర్తించేందుకు ఈ ట్యాగ్ ఉపయోగపడనుంది.గూగుల్ నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్ కొత్త ఫీచర్ల వివరాలు: గూగుల్ ఈ అప్?డేట్ వివరాలను ఒక బ్లాగ్ పోస్ట్‌లో పంచుకుంది. ఈ అప్‌డేట్‌లఅదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి.నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో వ్యక్తిగతీకరించిన విడ్జెట్లను రూపొందించుకునే ఆప్షన్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు.ోని అత్యంత విశేషం ఏంటంటే, పిక్సెల్ 10 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లలో 'జెమిని ఇంటెలిజెన్స్'ను చేర్చడం. ఇది వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా వ్యక్తిగతీకరించిన సూచనలను అందిస్తుంది. అలాగే, ఇందులోని 'రాంబ్లర్' (ఝుఎఎశ్రీవతీ) ఫీచర్‌ను మరింత మెరుగుపరిచారు. మనం మాట్లాడేటప్పుడు వచ్చే "ఉమ్" (బఎ) వంటి అనవసరపు ఊతపదాలను ఇది ఆటోమేటిక్‌గా తొలగించి, మన ఆలోచనలను స్పష్టమైన టెక్స్ట్‌గా మారుస్తుంది.దీనితో పాటు కిరాణా సామాను ఆర్డర్ చేయడం, రైడ్ బుక్ చేయడం వంటి అనేక దశలతో కూడిన పనులను కూడా జెమిని స్వయంగా నిర్వహించగలదు. ప్రస్తుతం ఈ ఫీచర్ భారత్?, జపాన్, యూకే దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. అదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి.నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో వ్యక్తిగతీకరించిన విడ్జెట్లను రూపొందించుకునే ఆప్షన్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు.

నవంబర్ 17న గోపాష్టమి- గోవులను ఇలా పూజిస్తే ముక్కోటి దేవతల అనుగ్రహం!



గోపాష్టమి హిందువులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఈ పండుగ కార్తీక మాసంలో శుక్ల పక్ష అష్టమి నాడు, అనగా దీపావళి తర్వాత వచ్చే శుద్ధ అష్టమి రోజు వస్తుంది. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు కూడా ఇదేరోజు గోవులను పూజించాడు కాబట్టి శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ రోజు గోవులను పూజించడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఈ సందర్భంగా గోపాష్టమి ఎప్పుడు? ఈ రోజు గోపూజ ఎలా చేయాలి? వివరంగా తెలుసుకుందాం.

గోపాష్టమి ఎప్పుడు?

కార్తిక మాసంలో విశిష్టంగా భావించే రోజులలో గోపాష్టమి ఒకటి. తెలుగు పంచాంగం ప్రకారం కార్తిక శుద్ధ అష్టమి అంటే దీపావళి ముగిసిన తరువాత ఎనిమిదో రోజును గోపాష్టమిగా జరుపుకుంటారు. ఈ ఏడాది నవంబర్ 17, మంగళవారం కార్తిక శుద్ధ అష్టమిని గోపాష్టమిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా గోపాష్టమి విశిష్టత గురించి తెలుసుకుందాం.

గోపాష్టమి విశిష్టత

కార్తిక మాసంలో శుద్ధ అష్టమి రోజు గోపాష్టమి పర్వదినం. శ్రీకృష్ణుడు గోవులను పూజించిన శుభదినమిది. ఈ రోజున గోవులను పూజించడం శుభప్రదమని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో గోపాష్టమి పర్వదినం జరుపుకోవడం వెనక ఉన్న పురాణ ప్రాశస్త్యాన్ని చూద్దాం.

ఇంద్రుని గర్వభంగం

శ్రీకృష్ణుడు, గోపాలకులు తనను పూజించలేదన్న అక్కసుతో ఇంద్రుడు గోకులంపై ఏడు పగళ్లు, ఏడు రాత్రులు రాళ్ల వర్షాన్ని కురిపిస్తాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలిపై గొడుగులా పట్టి నందవ్రజంలోని ప్రజలను, గోపాలకులను, గోవులను రక్షిస్తాడు. చివర రోజైన ఏడవ రోజు ఇంద్రునికి గర్వభంగం అవుతుంది. అప్పుడు ఇంద్రుడు శ్రీకృష్ణుని శరణు వేడి, కాపాడమని ప్రార్థిస్తాడు. అప్పుడు శ్రీకృష్ణుడు తనతో కలిసి గోకులంలో గోవులను పూజించడం వలన పాపపరిహారం అవుతుందని చెబుతాడు. ఈ విధంగా కార్తిక శుద్ధ అష్టమి రోజు ఇంద్రుడు, శ్రీకృష్ణుడు, గోపాలకులు గోవులను పూజించి శుభాలు పొందారు కాబట్టి ఆనాటి నుంచి కార్తిక శుద్ధ అష్టమిని గోపాష్టమిగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా గోపాష్టమి రోజు గోవులను ఎలా పూజించాలో చూద్దాం.

గోవులను ఇలా పూజించాలి

గోపాష్టమి పర్వదినం రోజు గోవులను శుభ్రంగా కడిగి పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలమాలలతో, చిరు గంటలు, మువ్వలతో చక్కగా అలంకరించాలి. గోవు చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయాలి. గోవు తోక భాగాన్ని చేతితో స్పృశించి, కళ్లకు అద్దుకోవాలి. 'ఓం సురభ్యై నమః' అనే మంత్రాన్ని 108 సార్లు పఠించాలి. గోమాతకు గ్రాసం, అరటి పండ్లు, అన్నపు రాశులు నైవేద్యంగా సమర్పించాలి.

ఈ రోజు ప్రత్యేకం

గోపూజ చేయడం హిందూ సంప్రదాయంలో ఒక భాగం. ప్రతి నిత్యం గోవులను పూజించినప్పటికీ ఈ రోజు ప్రత్యేకంగా ఆరాధిస్తారు. గోవు సకల దేవతా స్వరూపం కాబట్టి ఒక్క గోవును పూజిస్తే ముక్కోటి దేవతల అనుగ్రహాన్ని పొందవచ్చునని విశ్వాసం. ఇక ఇదే రోజు తిరుమలలో పుష్పయాగం మహోత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే మథుర, బృందావనంలో ఈ రోజు గోపూజ విశేషంగా జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు దుర్గాష్టమిగా కూడా జరుపుకుంటారు.

రాజీ మార్గమే రాజమార్గం.. పోలీసు అధికారులకు ప్రమోషన్ల బాట!

- ఏళ్ల నాటి పదోన్నతుల వివాదానికి డీజీపీ సి.వి. ఆనంద్ చొరవతో పరిష్కార దిశగా అడుగులు
- తొలి విడతలో 54 మంది డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు
- 12 మంది అదనపు ఎస్పీలకు నాన్ క్యాడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు.. ప్యానల్ ఇయర్‌లో మరో 10 పోస్టులు







ఖాళీల ఆధారంగా డీజీపీ కార్యాలయ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతిపాదిత పదోన్నతి జాబితాలను వివరించారు. అధికారుల అభ్యంతరాలు, అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం ప్రతిపాదిత జాబితాల ప్రకారం ముందుకు వెళ్లేందుకు సమావేశంలో పాల్గొన్న అధికారులు అంగీకారం తెలిపారు.

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబరు 17 (పీపుల్స్ న్యూస్) :
ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోలీసు అధికారుల పదోన్నతుల వ్యవహారానికి ఎట్టకేలకు పరిష్కార మార్గం కనిపిస్తోంది. సీని యారిటీ, రోస్టర్ పాయింట్లు, ఖాళీలు, అర్హతల విషయంలో నెల కొన్న వివాదాలకు తెరదించి అర్హులైన అధికారులకు న్యాయం చేసేందుకు డీజీపీ సి.వి. ఆనంద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కో ర్టు కేసులు, న్యాయపరమైన వివాదాలతో పదోన్నతులు ఆలస్యం కాకూడదనే లక్ష్యంతో అధికారుల మధ్య ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌ల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

★ తొలి విడతలో 54 మందికి పదోన్నతులు

డీఎస్పీ స్థాయి అధికారులకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు తొలి విడతలో 54 పోస్టులు అందుబాటులో ఉన్నట్లు సమావేశంలో వెల్లడించారు. రెండో విడతలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టులు అందుబాటులోకి రాను న్నాయి. ఇందుకు సంబంధించి 1991, 1995, 1996 బ్యా చ్‌లకు చెందిన అధికారుల ప్రమోషన్ ప్యానళ్లను సిద్ధం చేశారు. గతంలో జారీ చేసిన జీవో నంబర్ 74 ప్రకారం పదోన్నతుల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా, సీనియారిటీపై అభ్యంతరాలతో వివాదాలు ఏర్పడ్డాయి. వీటన్నింటినీ సమావేశంలో సమీక్షించారు.

★ 12 మంది అదనపు ఎస్పీలకు నాన్ క్యాడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు

నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టుల భర్తీపైనా కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం 12 పోస్టుల విషయంలో న్యాయపరమైన వివాదాలు, కోర్టు కేసులు లేకపోవడంతో పదోన్నతుల ప్రక్రియ చేపట్టేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులు అందుబాటులోకి రానున్నాయి.

★ వివాదాలకు స్వస్తి.. ఏకాభిప్రాయానికి అంగీకారం

సీనియారిటీ, రోస్టర్ నిబంధనలు, సర్వీసు కాలం, అందుబాటులో ఉన్న

★ ముఖ్యమంత్రి దృష్టికి పదోన్నతుల ప్రతిపాదనలు

సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేస్తానని డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. వివాదాలు, కోర్టు కేసులు సుదీర్ఘకాలం కొనసాగితే అర్హులైన అధికారులు పదవీ విరమణకు చేరువలో పదోన్నతి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొ న్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా నిబంధనల ప్రకారం అర్హులందరికీ న్యాయం చేయడమే పోలీసు శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు.డీజీపీ చొరవతో ఏళ్ల తరబడి కొనసాగుతున్న పదోన్నతుల వివాదానికి పరిష్కార మార్గం ఏర్పడటంతో పోలీసు అధికారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఆమోదం, తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల అనంతరం పదోన్నతుల ప్రక్రియ ముందుకు సాగనుంది.ఈ సమావేశంలో మహిళా భద్రతా విభాగం డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ ఎం. భగవత్, అదనపు డీజీలు ఆకున్ సబర్వాల్, విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్ ఖాసీం, కార్తికేయ, జోయల్ డేవిస్, జాయింట్ పోలీస్ కమిషనర్ చందనా దీప్తి, డీఐజీలు నారాయణ నాయక్, ఎల్.ఎస్. చౌహాన్ తదితర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ ముఠా గుట్టురట్టు!

- బాపూఘాట్‌లో ప్రమాదకర దందా.. ఆరుగురు అరెస్ట్
- 46 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు, 36 చిన్న సిలిండర్లు స్వాధీనం
- ఎలాంటి భద్రతా చర్యలు లేకుండానే రీఫిల్లింగ్.. రూ.4 లక్షల విలువైన సామగ్రి పట్టివేత!



హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబరు 17 (పీపుల్స్ న్యూస్)
:ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న ముఠా గుట్టును హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ గోల్కొండ జోన్ పోలీసులు రట్టు చేశారు. లంగర్‌హౌస్ పోలీసులతో పాటు మెహిదీపట్నం సర్కిల్ ఏసీఎస్ఓ అధికారులతో కలిసి బాపూఘాట్ ప్రాంతంలోని ఓ పాత సామాన్ల దుకాణంపై సంయుక్తంగా దాడి నిర్వహించారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల నుంచి 3, 5 కిలోల చిన్న సిలిండర్లలోకి అక్రమంగా గ్యాస్ నింపుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.4 లక్షల విలువైన సిలిండర్లు, రీఫిల్లింగ్ పరికరాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

★ భద్రతా చర్యలు బేఖాతర్.. జనావాసాల మధ్య ప్రమాదకర దందా!

గృహ వినియోగానికి సరఫరా చేసే హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల నుంచి చిన్న వాణిజ్య సిలిండర్లలోకి ఎలాంటి ముందస్తు భద్రతా చర్యలు తీసుకోకుండా గ్యాస్‌ను బదిలీ చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అనంతరం చిన్న సిలిండర్లను అవసరమైన వినియోగదారులకు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు గుర్తించారు. ప్రమాద కరమైన గ్యాస్ రీఫిల్లింగ్ ప్రక్రియను నిర్లక్ష్యంగా నిర్వహిస్తు ండటంతో అగ్నిప్రమాదం లేదా పేలుడు సంభవిస్తే భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు.

★ పట్టుబడిన ఆరుగురు వీరే..

1. రవి -- లంగర్‌హౌస్
2. సోహైల్ -- ప్రశాంత్‌నగర్, లంగర్‌హౌస్
3. పంకజ్ -- ఆటో డ్రైవర్
4. విక్కీ -- హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ సిలిండర్ ? సరఫరాదారుగా పనిచేస్తున్న వ్యక్తి
5. రాము -- ఆటో యజమాని, గ్యాస్ సరఫరా
6. రాజు -- కూలీ, మంగర్‌బస్తీ

★ స్వాధీనం చేసుకున్న సామగ్రి:

- హెచ్‌పీ గృహ వినియోగ పూర్తి గ్యాస్ సిలిండర్లు -- 46
- 3 కిలోల ఖాళీ సిలిండర్లు -- 35
- 5 కిలోల ఖాళీ సిలిండర్ -- 1
- తూకం యంత్రం -- 1
- గ్యాస్ రీఫిల్లింగ్ కిట్లు -- 7
- ట్రాలీ ఆటోలు -- 2

★ రవి గతంలోనూ ఇదే తరహా కేసులో నిందితుడు!

ఈ కేసులో నిందితుడైన రవిపై గతంలోనూ లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 56/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 287, 288, ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ సెక్షన్ 9(బి)(1)(బి), అత్యవసర వస్తువుల చట్టం సెక్షన్ 7 కింద కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు.తాజా ఘట నపై లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 285/2026 కింద బీఎన్ఎస్ 287, 288, అత్యవసర వస్తువుల చట్టం 7, ఎక్స్‌ప్లోజివ్స్ యాక్ట్ 9(బి)(1)(బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

★ ప్రజలకు పోలీసుల హెచ్చరిక

అనుమతులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వ, వినియోగం, రీఫిల్లింగ్, పంపిణీ వంటి కార్యకలాపాలకు పాల్పడటం చట్టవి రుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా జనా వాసాల మధ్య ఇలాంటి ప్రమాదకర కార్యకలాపాలు నిర్వహిస్తే అగ్నిప్ర మాదాలు, పేలుళ్లు సంభవించి అమాయకుల ప్రా ణాలకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. అనుమా నాస్పద గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాల సమాచారం పోలీసులకు అం దించాలని ప్రజలను కోరారు.టాస్క్‌ఫోర్స్ గోల్కొండ జోన్ ఇ న్‌స్పె క్టర్ ఎం. మహేశ్ పర్యవేక్షణలో ఎస్ఐ వి. శ్రీనివాస్, లం గర్ హౌస్ పోలీసులు, మెహిదీపట్నం సర్కిల్ ఏసీఎస్ఓ అది.కా రులు, సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. వివరాలను కమి ష నర్

టీయూడబ్ల్యూజే జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ములుగు జర్నలిస్టులు





కొట్టే రాజిరెడ్డి జాతీయ కార్యవర్గ సభ్యులు



బోయినపల్లి శ్రీధర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 17(పీపుల్స్ న్యూస్) :తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు జర్నలిస్టులు ఎన్నికయ్యారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ కొట్టే రాజిరెడ్డి ఎన్నిక కాగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సాక్షి నుంచి రామిడి కృష్ణారెడ్డి, నమస్తే తెలంగాణ నుంచి బోయినపల్లి శ్రీధర్ రావు, ఆంధ్రజ్యోతి నుంచి వసంత రమేష్, టీవీ5 నుంచి ఎస్.డి. అష్ఫల్ పాషా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ.. తమపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నాయకత్వంలో సంఘం జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు జర్న లిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి అం కితభావంతో పనిచేస్తామని తెలిపారు. కాగా, ములుగు జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర కౌన్సిళ్లకు ఐదుగురు ఎన్నిక కావడంపై జిల్లాలోని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కొట్టే రాజిరెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, బోయినపల్లి శ్రీధర్ రావు, వసంత రమేష్,ఎస్.డి. అష్ఫల్ పాషాలకు సహచర జర్న

మునగాకుతో ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలో తెలుసా..?

మనకు ప్రకృతి ఎన్నో విధాలుగా సాయ పడుతుంది. ప్రకృతిసిద్ధంగా లభించే చెట్ల ద్వారా మనకు ఆహారంతోపాటు ఔషధాలు కూడా మెండుగా లభిస్తాయి. ఆహారంగా ఉప యోగపడే కొన్ని మొక్కలు మన ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. అలాంటి వాటిలో మునగ కూడా ఒకటి. మునగాకు ఆకు కూరగానో, పప్పులో కలెగూరగానో లేదంటే పచ్చడిగానో చేసుకుని తినడంవల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. మరి మునగాకుతో కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో చూద్దాం..
వర్షాకాలంలో మునగాకును ఎక్కువగా వాడటంవల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. అంతేగాక ఈ కాలంలో తరచుగా వచ్చే



జలుబు, దగ్గులాంటి ఇబ్బందుల నుంచి కూడా బయటపడవచ్చు.పాలకూరతో పోలిస్తే మునగాకులో మూడు రెట్లు ఎక్కువగా ఐరన్ ఉ ంటుంది. అరటిపండు కంటే ఏడు రెట్లు ఎక్కు వగా మెగ్నీషియం లభిస్తుంది. పాలల్లో కంటే రెండు రెట్లు ఎక్కువగా ప్రొటీన్లు ఉంటాయి.

కొంపల్లిలో రేపు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

- కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు నిర్వహణ.. ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాలని జోనల్ కమిషనర్ ఆహ్వానం

కుత్బుల్లాపూర్: నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్):
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీ బుధవారం కొంపల్లిలోని ఖఎ= కన్వెన్షన్ హాల్‌లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పెన్షన్ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ ఆహ్వానించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమంలో లబ్ధిదారులు భాగస్వాములు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు.ఈ మేరకు జోనల్ కమిషనర్ ఆహ్వాన పత్రిక ద్వారా ప్రజాప్రతినిధులకు, పెన్షన్ లబ్ధిదారులకు ఆహ్వానం పలికారు.

ట్రాఫిక్ మార్పులో విద్యార్థులే కీలకం!

- సైబరాబాద్ మూవ్స్--2026కు 3.5 లక్షల మంది విద్యార్థులకు పిలుపు
- 400కు పైగా పాఠశాలలు, కళాశాలలతో పోలీస్, మున్సిపల్ కమిషనర్ల వర్చువల్ సమావేశం
- రహదారి భద్రత, ట్రాఫిక్ రద్దీ తగ్గింపుపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన









సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో నవంబరు 17 (పీపుల్స్ న్యూస్) :నగరంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపడంలో విద్యార్థులను భాగస్వాములుగా చేయాలని సైబరాబాద్ పోలీస్, మున్సిపల్ యంత్రాంగం సంకల్పించింది. సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమంలో భాగంగా సుమారు 3.5 లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముందు తొలిసారిగా 400కు పైగా పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులతో సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా వర్చువల్ సమావేశం నిర్వహించాయి.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, మున్సిపల్ కమిషనర్ డా. జి. సృజన సమావేశంలో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో నేరుగా మాట్లాడారు. జూమ్ ద్వారా 400కు పైగా విద్యాసంస్థలు పాల్గొనగా, మరో 200 నుంచి 300 మంది యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులంతా తరగతి గదులు, సమావేశ మందిరాల్లో ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

★ ట్రాఫిక్ సమస్యలకు విద్యార్థుల పరిష్కారాలు!

విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే మార్గాలను సురక్షితంగా, ట్రాఫిక్ రద్దీ లేకుండా తీర్చిదిద్దడంలో వారి అభిప్రాయాలు కీలకమని పోలీస్, మున్సిపల్ కమిషనర్లు పేర్కొన్నారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, రద్దీ నియంత్రణ వంటి అంశాల్లో విద్యార్థులు కేవలం ప్రయాణికులుగా కాకుండా మార్పుకు దోహదపడే భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు.

★ టీ-హబ్‌లో విద్యార్థులకు వినూత్న అనుభవాలు

సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సీఈఓ నవీద్ ఖాన్, డబ్ల్యూఆర్ఐ ఫెలో శ్రీనివాస్ అలవల్లి సైబరాబాద్ మూవ్స్ కార్యక్రమం, ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమ ఇల్లు, పాఠశాల, ప్రతిరోజూ ప్రయాణించే మార్గాలను భారీ మ్యాప్‌లపై గుర్తించి నగర ప్రయాణ విధానాన్ని అర్థం చేసుకునే అవకాశం కల్పించనున్నారు. రోడ్డు ఎలా దాటాలి? ఫుట్‌పాత్‌లను ఎలా ఉపయోగించాలి? సురక్షిత ప్రయాణం ఎలా సాగించాలి? అనే అంశాలపై అవగాహన కల్పించనున్నారు.అంతేకాకుండా భౌగోళిక శాస్త్రం, గణితం, పౌరశాస్త్రం, పర్యావరణ అంశాలను ప్రత్యక్ష మ్యాప్‌లు, సమాచారంతో నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఎంపికైన విద్యార్థుల ఆలోచనలను ప్రదర్శించడంతో పాటు పోలీస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, మెట్రో, బస్సు రవాణా విభాగాల పనితీరును తెలుసుకునే అవకాశం కల్పించనున్నారు.

★ ముఖ్యమైన తేదీలు ఇవే!

- నవంబర్ 20: ఇన్నోవేషన్ ఛాలెంజ్ దరఖాస్తులకు చివరి తేదీ.
- నవంబర్ 26 నుంచి 28 వరకు: టీ-హబ్‌లో సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమం.
- సమయం: ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు.
- నమోదు: cyberabadmoves.in

ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీసులు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్నారు. సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ-1 రవి కుమార్, అదనపు డీసీపీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

పండుగల అనంతరం బరువు పెరుగుదలతో ఆందోళన వద్దు.. ఇలా చేయండి చాలు..

పండుగల సమయంలో కొన్ని రోజుల పాటు మిఠాయిలు, నూనె పదార్థాలు, ఎక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల బరువు పెరిగినట్లు కనిపిస్తారు. అయితే రెండు కిలోల బరువు పెరిగిందంటే అంతా శరీరంలో కొవ్వు పెరిగినట్లుగా భావించకూడదు. పండుగ రోజుల్లో ఎక్కువగా తినడం, ఉప్పు ఎక్కువగా ఉన్న పదార్థాలు తీసుకోవడం, రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేయడం, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలతో శరీరంలో నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. అలాగే కాలేయం, కండరాల్లో గ్లైకోజన్ నిల్వలు పెరగడం వల్ల కూడా తాత్కాలికంగా బరువు పెరుగుతుంది. అధిక కేలరీల ఆహారం ఎక్కువ వారాల పాటు కొనసాగితేనే కొవ్వు పేరుకుపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల పండుగ తర్వాత ఆహారం మానేయడం, పండ్ల రసాలనే తీసుకోవడం, అన్నం వంటి కార్బోహైడ్రేట్లను పూర్తిగా తగ్గించడం లేదా కఠినమైన ఆహార నియమాలు పాటించడం సరైన పద్ధతి కాదు. వీటివల్ల మొదట్లో బరువు తగ్గినట్లు కనిపించినా కండరాల బలం, శక్తి, పోషకాలు తగ్గే ప్రమాదం ఉంటుంది.మన శరీర బరువు కొవ్వు, కండరాలు, నీరు, గ్లైకోజన్ నిల్వలతో కలిసి ఉంటుంది. కార్బోహైడ్రేట్లను ఎక్కువగా తీసుకున్నప్పుడు కాలేయం, కండరాల్లో గ్లైకోజన్ నిల్వలు పెరుగుతాయి. ప్రతి గ్రాము గ్లైకోజన్‌తోపాటు కొంత నీరు కూడా నిల్వ ఉంటుంది. ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు కూడా శరీరంలో ద్రవాలు పేరుకుపోతాయి. సాధారణ ఆహారపు అలవాట్లు, వ్యాయామం తిరిగి ప్రారంభించిన తర్వాత ఈ మార్పులు క్రమంగా తగ్గుతాయి. అయితే శరీరం ఖర్చు చేసే శక్తి కంటే ఎక్కువ కేలరీలు నిరంతరం తీసుకుంటే అదనపు శక్తి కొవ్వుగా నిల్వ అవుతుంది. బరువుతోపాటు నడుము చుట్టుకొలతను కూడా గమనించాలి. ముఖ్యంగా పొట్టలోని అంతర్గత కొవ్వు ఇన్సులిన్ నిరోధకత, ఇతర జీవక్రియ సంబంధిత సమస్యలతో ముడిపడి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు, కొవ్వు పదార్థాల స్థాయిలు, కాలేయ పనితీరు పరీక్షలు కూడా ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

ప్రోటీన్లు సరిగ్గా లభించకపోతే..?అతి తక్కువ కేలరీలు తీసుకునే ఆహార నియమాలు బరువు తగ్గడానికి సరైన మార్గం కావు. ప్రోటీన్ తగినంతగా అందకపోతే కొవ్వుతోపాటు కండరాలు కూడా తగ్గుతాయి. కండరాలు శారీరక బలాన్ని అందించడమే కాకుండా రక్తంలో చక్కెర నియంత్రణలోనూ ముఖ్యపాత్ర పోషిస్తాయి. పదేపదే కఠినమైన ఆహార నియమాలు పాటించడం వల్ల దీర్ఘకాలంలో బరువును నియంత్రించడం కష్టమవుతుంది. బరువు తగ్గాలంటే శరీరానికి అవసరమైన దానికంటే కొద్దిగా తక్కువ కేలరీలు తీసుకుంటూ, తగినంత ప్రోటీన్‌తోపాటు కార్బోహైడ్రేట్లు, కొవ్వులు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలి. డీటాక్స్ టీలు, జ్యూస్‌లతో చేసే శుభ్రపరిచే పద్ధతులు, కాలేయాన్ని శుద్ధి చేస్తాయని చెప్పే మందులు కూడా బరువు తగ్గించే పరిష్కారాలు కావు. కాలేయం, మూత్రపిండాలు శరీరంలోని వ్యర్థాలను తొలగించే పనిని నిరంతరం చేస్తుంటాయి. జ్యూస్‌లతో మాత్రమే ఉండే ఆహారంలో ప్రోటీన్, పీచు పదార్థాలు తక్కువగా ఉంటాయి. విరేచనాలు లేదా



మూత్ర విసర్జన పెంచే పదార్థాలు తాత్కాలికంగా శరీరంలోని నీటిని తగ్గిస్తాయి తప్ప కొవ్వును తగ్గించవు. కొన్ని మూలికా పదార్థాలు వాడే మందులతో ప్రతికూల ప్రభావాలు చూపిస్తాయి. ముఖ్యంగా ఫ్యాటీ లివర్, మధుమేహం, అధిక రక్తపోటు లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా లేకుండా ఇలాంటి ఉత్పత్తులు వాడకూడదు.

పండుగల తరువాత ఏం చేయాలి..?పండుగ తర్వాత ముందుగా సాధారణ భోజనపు అలవాట్లకు తిరిగి రావాలి. ప్రతి ప్రధాన భోజనంలో ప్రోటీన్ అందించే ఆహారంతోపాటు కూరగాయలు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలు ఉండేలా చూసుకోవాలి. పండ్లు తీసుకోవడం వల్ల పీచు పదార్థాలు అందడమే కాకుండా తీపి పదార్థాలపై కోరికను నియంత్రించడంలో సహాయపడుతాయి. నడక, ఈత, సైక్లింగ్ వంటి వ్యాయామాలు గుండె ఆరోగ్యానికి, ఇన్సులిన్ పనితీరుకు మేలు చేస్తాయి. బరువు తగ్గే సమయంలో కండరాలు తగ్గకుండా ఉండేందుకు బలవర్ధక వ్యాయామాలు కూడా అవసరం. నిద్ర సరిగా లేకపోవడం ఆకలి, ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతుంది కాబట్టి తగినంత నిద్ర కూడా ముఖ్యం. బరువు నిరంతరం పెరుగుతుంటే శరీర ద్రవ్యరాశి సూచీ, నడుము కొలత, రక్తంలో చక్కెర, కొవ్వు పదార్థాలు, కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. జీవనశైలి మార్పులు, వ్యాయామం, వైద్య చికిత్సతోనూ ఆశించిన ఫలితం రాని స్థూలకాయం ఉన్నవారికి నిపుణుల పరిశీలన తర్వాత బేరియాట్రిక్ శస్త్రచికిత్సను పరిశీలించవచ్చు.శస్త్ర చికిత్సలతో ప్రయోజనం ఉంటుందా..?

ఈ శస్త్రచికిత్స వల్ల మధుమేహం నియంత్రణలోనూ ప్రయోజనం ఉంటుందని అధ్యయనాలు వెల్లడించాయి. ఐదేళ్ల స్టాంపీడ్ అధ్యయనంలో గ్యాస్ట్రిక్ బైపాస్ చేయించుకున్న వారిలో 29 శాతం మంది, స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ చేయించుకున్న వారిలో 23 శాతం మంది హెచ్‌బీఏ1సీ స్థాయిని ఆరు శాతం లేదా అంతకంటే తక్కువకు తీసుకురాగలిగారు. వైద్య చికిత్స పొందిన వారిలో ఈ సంఖ్య ఐదు శాతంగా ఉంది. అలాగే 12 ఏళ్ల పాటు కొనసాగిన ఆర్ఎ-టీ2డీ అధ్యయనంలో శస్త్రచికిత్స చేయించుకున్నవారు సగటున 19.3 శాతం బరువు తగ్గగా, మందులు, జీవనశైలి మార్పులు పాటించినవారిలో ఈ తగ్గుదల 10.8 శాతంగా నమోదైంది. అయితే శస్త్రచికిత్స అవసరమా లేదా అనేది వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, స్థూలకాయం తీవ్రత, ఇతర అనారోగ్య సమస్యలు, గత చికిత్సల ఫలితాలను పరిశీలించిన తర్వాతే వైద్యులు నిర్ణయిస్తారు. పండుగ తర్వాత కొన్ని రోజుల బరువు పెరుగుదలను చూసి ఆందోళన చెందకుండా సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన దినచర్యను తిరిగి ప్రారంభించడం ఉత్తమమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని రవాణా సౌకర్యం కల్పించాలి



- కూకట్‌పల్లి నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు బస్సు సర్వీసు నడపాలి : సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ

బాలానగర్ నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :కూకట్‌పల్లి నుంచి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వరకు నేరుగా బస్సు సర్వీసు నడపాలని సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ కోరారు. ఈ మేరకు కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక కాలనీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తున్నాయని, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అయితే కూకట్‌పల్లి నుంచి కలెక్టరేట్‌కు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలు అదనపు ప్రయాణ ఖర్చులు భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కూకట్‌పల్లి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ప్రత్యేక బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు కూడా కూకట్‌పల్లి నుంచి నేరుగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తులు యాదగిరిగుట్టకు వెళ్లేందుకు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్సు సర్వీసు అందుబాటులోకి వస్తే భక్తులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గతంలో కూకట్‌పల్లి డిపో మేనేజర్‌గా పనిచేసిన నరహరి వికలాంగుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు కౌంటర్‌ను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ సౌకర్యాన్ని నిలిపివేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని గతంలో ఉన్న బస్సు కౌంటర్‌ను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా అవసరాలు, పేదల ప్రయాణ ఇబ్బందులు, వికలాంగుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తాము ప్రతిపాదించిన మూడు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిపో మేనేజర్‌ను జి. కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి కూకట్‌పల్లి మండల కార్యదర్శి నారాయణ, శ్రీనగర్ శాఖ కార్యదర్శి కె. మనోహారి, రవికుమార్, గంగన్న, ప్రభాకర్, జి. రాములు, ఉమారాణి, పెంటయ్య, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో మెదడువాపు.. ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు!



పిల్లల్లో మెదడువాపు సమస్య గురించి వినే ఉంటారు. మొదడులో ఇన్‌ఫెక్షన్ లేదా ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఈ వ్యాధి వస్తుంది. సాధారణంగా బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌ల వల్ల మెదడువాపు వస్తుంది. కొన్నిసార్లు వ్యాధి నిరోధకత వల్ల కూడా మెదడువాపు వస్తుంది. మెదడువాపు ఇన్‌ఫెక్షన్ సీరియస్ కండీషన్. కొంతమందిలో మెదడువాపు తీవ్రంగా ఉంటే మరణానికి దారితీస్తుంది. దీన్నుంచి కోలుకున్న వాళ్లలో సుదీర్ఘకాలం కొన్ని అనారోగ్య సమస్యలు ఉంటాయి. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్ నుంచి రికవరీ అయిన తర్వాత వాళ్ల ప్రవర్తన, మాట, ఎదుగులలో ఇబ్బందులు ఉంటాయి. కాబట్టి కొంతకాలంపాటు రిహాబిలిటేషన్ కేర్ అవసరం. అలాగే వైద్యులు సూచించినంత కాలం మందులు వాడాలి.ఎలా తెలుసుకోవాలి?మెదడువాపుని తొందరగా గుర్తించి, సరైన వైద్యం చేయించాలి. చిన్న పిల్లలకు చాలాసార్లు జ్వరం, జలుబు వస్తాయి. మెదడువాపు వచ్చినా ఈ లక్షణాలు ఉంటాయి. కాబట్టి తల్లిదండ్రులు మెదడువాపుని పసిగట్టలేరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరం, దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు ఉంటాయి. ఫ్లూ జ్వరం బారినపడిన పిల్లల్లోనూ ఈ లక్షణాలు ఉంటాయి. అయితే.. మెదడువాపు ఉన్న పిల్లలు మగతగా ఉంటారు. కొంతమందికి ఫిట్స్ వస్తాయి. అధిక జ్వరం వల్ల పిల్లలకు ఫిట్స్ రావొచ్చు. అంతమాత్రాన వాళ్లకు మెదడువాపు వచ్చిందని భ్రమ పడొద్దు. పిల్లలకు అధిక జ్వరం వల్ల ఫిట్స్ వచ్చి తగ్గిన తర్వాత స్పృహలోకి వస్తారు. జ్వరం తగ్గగానే చలాకీగా ఉంటారు. ఆడుకునే ప్రయత్నం చేస్తారు. అదే మెదడువాపు ఉంటే.. ఫిట్స్ తగ్గిన తర్వాత స్పృహలో ఉండరు. మెదడువాపు ఉన్న పిల్లల్లో జ్వరంతోపాటు మగత ఉంటుంది. ఎక్కువగా నిద్రపోతారు. అతిగా స్పందిస్తారు. ఎదుటివాళ్లతో సరిగా మాట్లాడలేరు.పిల్లల్లో అధిక జ్వరంతోపాటు అధిక నిద్ర, మగత లక్షణాలు గుర్తిస్తే మెదడువాపు ఉందేమోనని అనుమానించాలి. ఆలస్యం చేయకుండా పిల్లల వైద్యులకు చూపించాలి. మెదడువాపుని త్వరగా గుర్తిస్తే సకాలంలో చికిత్స అందుతుంది. అందువల్ల దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. మెదడువాపు వచ్చిన పిల్లలకు ఐసీయూలో చికిత్స అందిస్తారు. కొందరికి వెంటిలేటర్ అవసరం పడుతుంది. న్యూరాలజీ సపోర్ట్ అవసరం. నిరంతరం ఈసీజీతో మెదడు పనితీరు పరిశీలిస్తూ ఫిట్స్ వచ్చే ప్రమాదాన్ని గుర్తిస్తారు. ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. క్యూలెక్స్ దోమ కుడితే వచ్చే మెదడువాపు (జపనీస్ ఎన్‌సెఫలైటిస్)కి వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. ఒకప్పుడు మెదడువాపు బారినపడ్డవాళ్లలో జపనీస్ ఎన్‌సెఫలైటిస్ బాధితులే ఎక్కువగా ఉండేవారు.

చిత్తడి నేలల గుర్తింపు, సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- చెరువుల హద్దులను గుర్తించి, సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (పీపుల్స్ న్యూస్) :జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలకు సంబంధించిన చెరువుల సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి చిత్తడి నేలల సర్వే ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన చెరువులకు సంబంధించిన సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చెరువుల పరిధిని గుర్తించి, హద్దులను నిర్ధారించి సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం ఎఫ్ఆర్ఎల్, గరిష్ఠ వరద నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకొని హద్దులను నిర్ధారించాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని, అవసరమైన చోట వ్యవసాయ, సంబంధిత శాఖల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిధిలోకి వచ్చే భూములను గుర్తించి ముందుగా సరిహద్దు గుర్తుల ఏర్పాటు పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని తదుపరి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.సర్వే పనుల్లో ప్రస్తుతం ఉన్న మందకొడి పురోగతిని అధిగమించి, వారం రోజుల్లో సాధ్యమైనన్ని చెరువుల సర్వేలను పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత ఈఈలు, డీఈలు, జేఈలు రెవెన్యూ సర్వేయర్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డి ఐ ఓ అప్పలనాయుడు, ఈఈ నారాయణ, సంబంధిత శాఖల డీఈలు, ఇంజినీరింగ్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోహ్లీ రిటైర్మెంట్‌పై కపిల్ దేవ్ సంచలన వ్యాఖ్యలు!



టెస్టులకు వీడ్కోలు పలకడం కెరీర్‌లోనే పెద్ద తప్పిదం

పదేళ్ల తర్వాత తన నిర్ణయంపై కోహ్లీ బాధపడతాడన్న దిగ్గజ క్రికెటర్

న్యూఢిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం, 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. టెస్టులకు వీడ్కోలు పలకడం కోహ్లీ కెరీర్‌లోనే అతిపెద్ద తప్పిదమని అభిప్రాయపడ్డారు. పదేళ్ల తర్వాత తన నిర్ణయంపై కోహ్లీ పశ్చాత్తాపపడతాడని వ్యాఖ్యానించారు. అద్భుతమైన ఫిట్‌నెస్ కలిగిన కోహ్లీ మరికొంత కాలం టెస్టు క్రికెట్‌లో కొనసాగాల్సిందని పేర్కొన్నారు.మిడ్‌డేతో మాట్లాడిన కపిల్ దేవ్.. కోహ్లీ ఫిట్‌నెస్ ఏ ఇతర ఆటగాడికీ తీసిపోదని, 25 ఏళ్ల యువ క్రికెటర్‌తోనూ పోటీపడగల సామర్థ్యం అతనికి ఉందని ప్రశంసించారు. ఇంతటి శారీరక సామర్థ్యం ఉన్న ఆటగాడు టెస్టులకు వీడ్కోలు పలకడం సరైన నిర్ణయం కాదన్నారు.**మోహిందర్ అమర్‌నాథ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి**కష్టకాలంలో ఆగ్రహంతో రిటైర్మెంట్ నిర్ణయాలు తీసుకోవడం సరికాదని కపిల్ హితవు పలికారు. మాజీ క్రికెటర్ మోహిందర్ అమర్‌నాథ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అమర్‌నాథ్ పలుమార్లు జట్టులో స్థానం కోల్పోయినా తిరిగి పుంజుకుని తన ప్రతిభను నిరూపించుకున్నారని గుర్తుచేశారు. ఆటగాళ్లు కూడా విమర్శలు, ఒడిదుడుకులకు కుంగిపోకుండా తిరిగి జట్టులో స్థానం సంపాదించేందుకు ప్రయత్నించాలని అన్నారు.**123 టెస్టుల్లో 9,230 పరుగులు** విరాట్ కోహ్లీ 2025 మే 12న టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. 14 ఏళ్ల టెస్టు కెరీర్‌లో 123 మ్యాచ్‌లు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించారు. ఇందులో 30 సెంచరీలు, 31 అర్ధసెంచరీలు ఉన్నాయి. అంతకుముందు 2024 టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు.కోహ్లీతో పాటు రోహిత్ శర్మ భవిష్యత్తుపైనా కపిల్ దేవ్ స్పందించారు. ఆటగాళ్ల భవిష్యత్తును ఎంపిక సంఘమే నిర్ణయించాలని, దేశానికి సేవలందించిన ప్రతి ఆటగాడూ ఏదో ఒక దశలో ఆటకు వీడ్కోలు పలకాల్సిందేనని పేర్కొన్నారు.

ధోనీ అభిమానులకు భారీ షాక్!



- ఐపీఎల్‌కు ఆటగాడిగా వీడ్కోలు..

చెన్నై సూపర్ కింగ్స్‌కు కొత్త బాధ్యతల్లో ధోనీ

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అభిమానులకు షాకింగ్ న్యూస్. ఐపీఎల్‌లో ఆటగాడిగా తన ప్రస్థానానికి ధోనీ ముగింపు పలికారు. 2027 ఐపీఎల్ సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. అయితే ఆటగాడిగా తప్పుకున్నప్పటికీ ధోనీ చెన్నై జట్టుతోనే కొనసాగనున్నారు. ఇకపై జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నారు. **మెంటార్‌గా కొత్త బాధ్యతలు** 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు ధోనీ కీలక ఆటగాడిగా కొనసాగారు. ఆయన నాయకత్వంలో సీఎస్కే ఐదు ఐపీఎల్ టైటిళ్లను సాధించింది. ధోనీ రిటైర్మెంట్‌పై జట్టు యాజమాన్యం భావోద్వేగ స్పందన తెలిపింది. ధోనీ లేకుండా చెన్నై సూపర్ కింగ్స్‌ను ఊహించలేమని జట్టు యజమాని ఎన్. శ్రీనివాసన్ పేర్కొన్నారు. 2008లో ధోనీని జట్టులోకి తీసుకోవడం తన అత్యుత్తమ నిర్ణయమని కొనియాడారు.**గాయాల కారణంగా నిర్ణయం** గత కొంతకాలంగా గాయాలతో ఇబ్బందిపడుతున్న ధోనీ 2026 ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరంగా ఉన్నారు. తన శారీరక సామర్థ్యాన్ని పరీక్షించుకున్న అనంతరం ఆటగాడిగా కొనసాగడం కష్టమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మెంటార్‌గా యువ ఆటగాళ్లకు తన అనుభవాన్ని పంచుకోనున్నారు.**ఐపీఎల్‌లో ధోనీ ఘనతలు**ధోనీ మొత్తం 278 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులు సాధించారు. కెప్టెన్‌గా 235 మ్యాచ్‌లకు నాయకత్వం వహించి 136 విజయాలు అందించారు. 2010, 2011, 2018, 2021, 2023లో చెన్నైకి ఐదు టైటిళ్లు అందించారు. ఆటగాడిగా మైదానంలో కనిపించకపోయినా మెంటార్‌గా చెన్నై జట్టుతో కొన సాగనుండటంతో అభిమానులకు కొంత ఊరట లభించనుంది.

కివీస్‌పై పేస్ దాడికి గిల్ వ్యూహం!

నలుగురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి భారత్.. తుది జట్టుపై కెప్టెన్ కసరత్తు



వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌లో భారత జట్టు నలుగురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగనుంది. ఈ విషయాన్ని భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశారు. గురువారం (నవంబర్ 19) నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్టుకు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ జట్టు కూర్పుపై వివరాలు వెల్లడించారు. ఏడుగురు ప్రధాన బ్యాటర్లతో పాటు నలుగురు పేసర్లను ఆడించాలని నిర్ణయించినట్లు తెలిపారు.**పేసర్ల ఎంపికపై తర్జనభర్జన** ప్రస్తుతం భారత జట్టులో ఫాస్ట్ బౌలర్లందరూ మంచి ఫామ్‌లో ఉండటంతో తుది జట్టును ఎంపిక చేయడం కష్టంగా మారిందని గిల్ అన్నారు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్ వంటి బౌలర్లు అందుబాటులో ఉన్నారు. వీరిలో ఎవరిని ఎంపిక చేయాలన్నది జట్టు యాజమాన్యానికి సవాలుగా మారిందని పేర్కొన్నారు.మ్యాచ్ తొలి రెండు రోజుల్లో పిచ్ నుంచి పేసర్లకు సహకారం లభించే అవకాశం ఉందని, మూడో రోజు నుంచి వికెట్ నెమ్మదిగా మారుతుందని గిల్ వివరించారు. పాత బంతితోనూ వికెట్లు తీయగలిగే వేగవంతమైన బౌలర్లు జట్టుకు అవసరమని తెలిపారు. బలమైన గాలులు వీచే పరిస్థితుల్లో బౌలర్లపై అదనపు ఒత్తిడి ఉంటుందని, అందుకు అనుగుణంగా బౌలింగ్ కూర్పును నిర్ణయిస్తామని చెప్పారు.**ఏడుగురు బ్యాటర్లతో బరిలోకి**జట్టులో ఏడుగురు ప్రధాన బ్యాటర్లను ఆడించాలని భావిస్తున్నట్లు గిల్ వెల్లడించారు. ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో బ్యాటింగ్ చేయగల బౌలర్లను ఎంపిక చేయడంపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఆకాశ్ దీప్, అన్షుల్ కాంబోజ్ బ్యాటింగ్ చేయగలరని, నితీశ్ కుమార్ రెడ్డి కూడా మంచి బ్యాటర్ అని పేర్కొన్నారు. జట్టు అవసరాలకు అనుగుణంగా తుది కూర్పును నిర్ణయిస్తామని చెప్పారు.**రిషభ్ పంత్‌కు కెప్టెన్ మద్దతు**వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ ఫిట్‌నెస్, ఫామ్‌పై వస్తున్న సందేహాలను గిల్ తోసిపుచ్చారు. సుమారు 50 టెస్టులు ఆడిన అనుభవం పంత్‌కు ఉందని, విదేశీ గడ్డలపై కూడా అద్భుతంగా రాణించాడని ప్రశంసించారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌లలో సెంచరీలు సాధించిన పంత్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు.**డబ్ల్యూటీసీ ఫైనలే లక్ష్యం** న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల్లోనూ విజయం సాధిస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని గిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సిరీస్‌కు మెరుగైన సన్నద్ధత కల్పించేందుకే వన్డే జట్టు నుంచి కొందరు ఆటగాళ్లను ముందుగానే విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే టీ20, వన్డే సిరీస్‌లను గెలిచిన భారత్ టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకుని న్యూజిలాండ్ పర్యటనను ఘనంగా ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.



అంతర్జాతీయ స్థాయిలో మను భాకర్‌కు

అరుదైన గుర్తింపు!

- **20262030 కాలానికి ఐఎస్ఎస్ఎఫ్ అథ్లెట్ల కమిటీలో సభ్యురాలిగా ఎన్నిక**
- **క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం**

న్యూఢిల్లీ: భారత షూటింగ్ స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడల సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) అథ్లెట్ల కమిటీ సభ్యురాలిగా ఆమె ఎన్నికయ్యారు. 2026 నుంచి 2030 వరకు నాలుగేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ విషయాన్ని భారత జాతీయ రైఫిల్ సంఘం అధికారికంగా వెల్లడించింది.**22 మంది అభ్యర్థుల నుంచి ఎన్నిక** ప్రపంచవ్యాప్తంగా 20 దేశాలకు చెందిన 22 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీపడ్డారు. రైఫిల్, పిస్టల్, షాట్‌గన్ విభాగాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం ఆరుగురు సభ్యులను క్రీడాకారుల ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఈజిప్టులోని కైరో, ఖతార్‌లోని దోహాలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల సందర్భంగా ఆన్‌లైన్‌లో నిర్వహించారు. పిస్టల్ విభాగానికి ప్రాతినిధ్యం వహిస్తూ మను భాకర్ ఈ పదవిని దక్కించుకున్నారు.**క్రీడాకారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం** తన ఎన్నికపై మను భాకర్ సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన తోటి షూటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారుల సమస్యలు, అవసరాలు సమర్థవంతంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. పోటీ నిబంధనలు, షెడ్యూళ్లలో స్పష్టత తీసుకురావడంతో పాటు క్రీడాకారులకు మెరుగైన సహాయక వ్యవస్థలు కల్పించేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కొత్త ప్రతిభను ప్రోత్సహించడం కూడా తన లక్ష్యమని తెలిపారు.**ఒలింపిక్ పతకాలతో ప్రత్యేక గుర్తింపు** 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ రెండు కాంస్య పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన స్వతంత్ర భారత తొలి క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. ఆమె ఎన్నికతో అంతర్జాతీయ షూటింగ్ రంగంలో భారత క్రీడాకారుల గొంతుకకు మరింత ప్రాధాన్యత లభించనుంది. 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు ముందు ఆమెకు ఈ బాధ్యత దక్కడం విశేషం.

రాజస్థాన్ రాయల్స్‌లోకి మహ్మద్ షమీ..!

ఐపీఎల్-2027కు ముందే కీలక ఆటగాళ్ల బదిలీ

లఖ్‌నవూతో రాజస్థాన్ మల్టీ ప్లేయర్ ట్రేడ్ డీల్.. శామ్ కరన్ మరో జట్టుకు



న్యూఢిల్లీ: ఐపీఎల్-2027 సీజన్‌కు ముందే జట్ల మధ్య ఆటగాళ్ల మార్పిడి ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. ఇందులో భాగంగా రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ మల్టీ ప్లేయర్ ట్రేడ్ డీల్‌లో భాగంగా భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేరగా, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్ కరన్ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు మారాడు. వీరితో పాటు స్పిన్నర్ ఎం. సిద్ధార్థ్ కూడా రాజస్థాన్ జట్టులోకి వచ్చాడు. వచ్చే సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే లక్ష్యంతో రెండు జట్లు తమ ఆటగాళ్ల బలాబలాలను మార్చుకుంటున్నాయి.**రూ.8 కోట్లకు షమీ కొనుగోలు** ఈ ఒప్పందంలో ప్రధాన ఆకర్షణ మహ్మద్ షమీ. 35 ఏళ్ల ఈ భారత పేసర్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.8 కోట్లకు సొంతం చేసుకుంది. గతంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ షమీని రూ.10 కోట్లకు తీసుకుంది. తాజా ట్రేడ్ ఒప్పందంలో అతడి ధర రూ.2 కోట్లు తగ్గింది. అంతర్జాతీయ క్రికెట్‌లో విశేష అనుభవం ఉన్న షమీ రాకతో రాజస్థాన్ బౌలింగ్ విభాగానికి మరింత బలం చేకూరనుంది.షమీకి కొత్త బంతితో వికెట్లు తీయడంలో ప్రత్యేక నైపుణ్యం ఉంది. ముఖ్యంగా పవర్‌ప్లేలో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేయగలడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయడంతో పాటు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయడం అతడి ప్రత్యేకత. అనుభవజ్ఞుడైన బౌలర్ కావడంతో కీలక సమయాల్లో జట్టుకు ఉపయోగపడే అవకాశం ఉంది.**ఐపీఎల్‌లో షమీ ఘన గణాంకాలు** మహ్మద్ షమీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో 132 మ్యాచ్‌లు ఆడి 145 వికెట్లు పడగొట్టాడు. పవర్‌ప్లేలో వికెట్లు సాధించడంలో అతడికి మంచి రికార్డు ఉంది. కొత్త బంతితో పాటు పాత బంతితోనూ బౌలింగ్ చేయగల సామర్థ్యం షమీ సొంతం. అతడి అనుభవం రాజస్థాన్ యువ బౌలర్లకు కూడా ఉపయోగపడనుంది. వచ్చే సీజన్‌లో రాజస్థాన్ తరఫున షమీ ఎలా రాణిస్తాడన్నది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.**లఖ్‌నవూకు శామ్ కరన్ అస్త్రం** మరోవైపు రాజస్థాన్ రాయల్స్ నుంచి ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్ కరన్ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌లో చేరాడు. అతడిని రూ.2.4 కోట్ల ధరతో లఖ్‌నవూ దక్కించుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ రాణించగల సామర్థ్యం కరన్ ప్రత్యేకత. అవసరమైన సమయంలో వేగంగా పరుగులు సాధించడంతో పాటు బౌలింగ్‌లోనూ కీలక వికెట్లు తీయగలడు.కరన్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో 997 పరుగులు చేయడంతో పాటు 59 వికెట్లు సాధించాడు. ఆల్‌రౌండర్‌గా అతడి సేవలు లఖ్‌నవూ జట్టుకు ఉపయోగపడనున్నాయి. జట్టు కూర్పులో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలకు సమతుల్యత తీసుకురావడంలో కరన్ కీలకంగా మారే అవకాశముంది.



పాత్ర కోసం జుట్టు కత్తిరించుకున్న సాయి పల్లవి!

- కొత్త లుక్ చూసి షాకైన తల్లి.. వీడియో కాల్ కట్

- విగ్గు పెట్టుకున్నావా అంటూ ఆరా తీసిన తండ్రి

హైదరాబాద్: సహజ నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న హీరోయిన్ సాయి పల్లవి తన కొత్త సినిమా కోసం చేసిన సాహసోపేతమైన మార్పు ఆసక్తికరంగా మారింది. ధనుష్ హీరోగా నటిస్తున్న 'ఓం: చాప్టర్ 1 ఉధిరమ్: ది బ్లడ్ వుడ్' సినిమా కోసం ఆమె తన పొడవాటి జుట్టును కత్తిరించుకున్నారు. అయితే సాయి పల్లవి తీసుకున్న ఈ నిర్ణయం ఆమె తల్లిదండ్రులకు ఆశ్చర్యం కలిగించింది. ముఖ్యంగా కొత్త లుక్ చూసిన తల్లి షాక్‌కు గురై వీడియో కాల్ కట్ చేశారట. ఈ విషయాన్ని సాయి పల్లవే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.**పాత్ర కోసం పూర్తిగా మారిపోయా** దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి చెప్పిన కథ తనకు బాగా నచ్చిందని సాయి పల్లవి తెలిపారు. సినిమాలోని పాత్రకు తగ్గట్టుగా తన రూపాన్ని మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇందులో ఆమె నిత్యారెడ్డి అనే పోలీసు అధికారిణి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం దర్శకుడు నిజ జీవిత ఐపీఎస్ అధికారి మెరిన్ జోసెఫ్ రూపాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారు. ఆమె మాదిరిగా చిన్న జుట్టుతో కనిపించాలనే ఉద్దేశంతో సాయి పల్లవి నిజంగానే జుట్టు కత్తిరించుకున్నారు.**తల్లి షాక్.. తండ్రికి అనుమానం**జుట్టు కత్తిరించుకున్న తర్వాత తన కొత్త రూపాన్ని ముందుగా తల్లికి వీడియో కాల్‌లో చూపించానని సాయి పల్లవి చెప్పారు. తనను ఆ రూపంలో చూసిన తల్లి ఒక్కసారిగా ఆశ్చర్యపోయి ఎందుకు జుట్టు కత్తిరించుకున్నావంటూ ప్రశ్నించారని, ఆ తర్వాత ఫోన్ పెట్టేశారని తెలిపారు. అనంతరం తండ్రి ఫోన్ చేసి, పల్లవి.. అది విగ్గు కదా? అని అడిగారని చెప్పారు. తాను నిజంగానే జుట్టు కత్తిరించుకున్నానని, సినిమా పాత్ర కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించానన్నారు. కొత్త రూపానికి అలవాటు పడటానికి తల్లిదండ్రులకు కొంత సమయం పట్టిందని నవ్వుతూ వెల్లడించారు.

నవంబర్ 20న సినిమా విడుదల రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ధనుష్, మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కథలో సాయి పల్లవి పోలీసు అధికారిణిగా కనిపించనున్నారు.

నెట్‌ఫ్లిక్స్‌లో 'రణబాలి' ప్రభంజనం.. విజయ్ నటనకు ప్రేక్షకుల ప్రశంసలు!



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన చారిత్రక నేపథ్య యాక్షన్ చిత్రం 'రణబాలి' ఓటీటీలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. థియేటర్లలో విడుదలైన తర్వాత మిశ్రమ స్పందన అందుకున్న ఈ చిత్రం.. నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చిన అనంతరం మరోసారి వార్తల్లో నిలిచింది. నవంబర్ 13 నుంచి తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాకు వివిధ ప్రాంతాల ప్రేక్షకుల నుంచి స్పందన లభిస్తోంది.**టాప్-10 జాబితాలో రెండో స్థానం** నెట్‌ఫ్లిక్స్ ఇండియా సినిమా విభాగంలో 'రణబాలి' రెండో స్థానానికి చేరినట్లు సినీ వర్గాల కథనాలు వెల్లడించాయి. థియేటర్లలో సినిమా చూడలేకపోయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో వీక్షిస్తున్నారు. ముఖ్యంగా హిందీ ప్రేక్షకుల నుంచి కూడా ఆసక్తి కనిపిస్తుండటంతో సినిమాకు కొత్త ప్రేక్షకులు చేరుతున్నారు. డిజిటల్ విడుదలతో ఈ చిత్రంపై చర్చ మళ్లీ మొదలైంది. **విజయ్ నటనకు ప్రశంసలు** ఈ సినిమాలో విజయ్ దేవరకొండ చేసిన శారీరక మార్పు, కఠినమైన రూపం, ఆవేశభరితమైన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. పాత్రలోని తీవ్రతను తెరపై చూపించిన తీరు అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని 'గాడ్ సీన్' సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేకంగా చర్చకు వస్తోంది. ఆ సన్నివేశంలో విజయ్ ప్రదర్శించిన నటన, తెరపై ఆయన ఉనికి అద్భుతంగా ఉన్నాయంటూ పలువురు అభిమానులు స్పందిస్తున్నారు. కొందరు ఆయనకు జాతీయ అవార్డు రావాలని కూడా అభిప్రాయపడుతున్నారు. **రష్మిక నటనపైనా చర్చ** ఈ చిత్రంలో జయమ్మ పాత్రలో నటించిన రష్మిక మందన్నకు కూడా మంచి స్పందన లభిస్తోంది. విజయ్, రష్మికల మధ్య తెరపై కనిపించిన అనుబంధం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ప్రధాన జంట నటనతో పాటు దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కథను తెరకెక్కించిన విధానంపై కూడా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. **బ్రిటన్‌లోనూ చర్చకు దారితీసిన కథాంశం** బ్రిటిష్ వలస పాలన కాలంలో జరిగిన ఘటనల నేపథ్యంతో రూపొందిన ఈ సినిమా విదేశీ ప్రేక్షకుల దృష్టిని కూడా ఆకర్షిస్తోంది.

పెళ్లి పీటలెక్కిన 'గద్దలకొండ గణేశ్' హీరోయిన్!

- మలేషియాలో ప్రియుడు మహావిష్ణుతో ఏడడుగులు..

- లంకావి దీవిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహ వేడుక



హైదరాబాద్: తెలుగు ప్రేక్షకులకు 'గద్దలకొండ గణేశ్' సినిమాతో దగ్గరైన హీరోయిన్ మృణాళిని రవి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. మలేషియాకు చెందిన ఆధ్యాత్మిక వక్త మహావిష్ణును ఆమె వివాహం చేసుకున్నారు. నవంబర్ 15న మలేషియాలోని లంకావి దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో హిందూ సంప్రదాయ పద్ధతిలో వీరి వివాహం ఘనంగా జరిగింది.**ఏడేళ్ల స్నేహం.. ప్రేమగా మారి** మృణాళిని, మహావిష్ణు మధ్య గత ఏడేళ్లుగా పరిచయం ఉంది. ఆ స్నేహం కాస్తా ప్రేమగా మారడంతో ఈ ఏడాది ఆగస్టులో తమ ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఇరు కుటుంబాల అంగీకారంతో నిశ్చితార్థం చేసుకున్నారు. తాజాగా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. పెళ్లికి సంబంధించిన ఫొటోలను మృణాళిని సోషల్ మీడియాలో పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.**'గద్దలకొండ గణేశ్'తో గుర్తింపు** సోషల్ మీడియా వీడియోల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న మృణాళిని రవి 2019లో విజయ్ సేతుపతి నటించిన 'సూపర్ డీలక్స్' చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. వరుణ్ తేజ్ హీరోగా నటించిన 'గద్దలకొండ గణేశ్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. అనంతరం 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు', 'మామా మశ్చీంద్ర' చిత్రాల్లో నటించారు. తమిళంలో 'ఎనిమీ', 'ఎంజీఆర్ మగన్', 'జాంగో', 'కోబ్రా', 'రోమియో' వంటి సినిమాలతో గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆమె పెళ్లి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

ఎన్టీఆర్ అభిమానులకు డబుల్ ధమాకా!



ఒకేసారి రెండు సినిమాలతో తారక్ సందడి.. ప్రశాంత్ నీల్, త్రివిక్రమ్, అనిల్ రావిపూడితో భారీ ప్రాజెక్టులు

హైదరాబాద్: మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు వరుస శుభవార్తలు అందుతున్నాయి. ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్న తారక్ మరో క్రేజీ ప్రాజెక్టుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డ్రాగన్' సినిమాతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పిన ఆయన, ఆ తర్వాత మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో మరో ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటించనున్నారు. ఇదే సమయంలో దర్శకుడు అనిల్ రావిపూడితోనూ కొత్త సినిమా ప్రకటించడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది.**ప్రశాంత్ నీల్‌తో 'డ్రాగన్'** ప్రస్తుతం ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' చిత్రం రూపొందుతోంది. భారీ యాక్షన్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగాయి. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ చిత్రం విడుదలకు సిద్ధం కానుంది.**త్రివిక్రమ్‌తో 'గాడ్ ఆఫ్ వార్'** 'డ్రాగన్' తర్వాత ఎన్టీఆర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో నటించనున్నారు. ఈ సినిమాకు 'గాడ్ ఆఫ్ వార్' అనే పేరు ప్రచారంలో ఉంది. జూలై నుంచి ఈ ప్రాజెక్టును సెట్స్‌పైకి తీసుకెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారీ కథా నేపథ్యంతో రూపొందనున్న ఈ చిత్రంపై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. అయితే సినిమా షూటింగ్ తేదీలు, ఇతర నటీనటుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.**అనిల్ రావిపూడితో మరో సినిమా** మరోవైపు ఎన్టీఆర్, అనిల్ రావిపూడి కలయికలో సినిమా ఉంటుందని అధికారికంగా ప్రకటించడం అభిమానులకు మరో కానుకగా మారింది. ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్ రామ్ తన ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే సినీ పరిశ్రమలో ఆసక్తికర చర్చ సాగుతోంది. మాస్, కామెడీ, కుటుంబ వినోద చిత్రాలతో విజయాలు అందుకున్న అనిల్ రావిపూడి.. ఎన్టీఆర్‌ను ఏ తరహా పాత్రలో చూపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.**రెండు సినిమాలు ఒకేసారి చేస్తారా?** త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఈ మధ్యలో అనిల్ రావిపూడితో ఓ వేగవంతమైన ప్రాజెక్టును పూర్తి చేయాలనే ఆలోచన ఉందని ప్రచారం జరుగుతోంది.

గ్రామీ నామినేషన్లలో 'ధురంధర్'కు నిరాశ!



రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్: ది రివెంజ్ చిత్రానికి 2027 గ్రామీ అవార్డుల్లో నిరాశ ఎదురైంది. ఈ సినిమా నుంచి సంగీత దర్శకుడు శాశ్వత్ సచ్‌దేవ్ రూపొందించిన పాటలను ఎనిమిది విభాగాల్లో పరిశీలనకు పంపినప్పటికీ, తుది నామినేషన్లలో ఒక్కదానికి కూడా చోటు దక్కలేదు.'ఫిర్ సే', 'జైయే సజనా', 'జాన్ సే గుజర్తే హై', 'కన్హయ్యా', 'ఆరి ఆరి', 'మన్ అట్కేయా' వంటి పాటలు వివిధ విభాగాల్లో పోటీపడ్డాయి. దేశంలో మంచి ఆదరణ పొందిన ఈ పాటలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని చిత్ర బృందం ఆశించినా ఫలితం దక్కలేదు.అయితే, భారతీయ సంగీతానికి గ్రామీ వేదికపై ప్రాతినిధ్యం లభించింది. దేవన్ ఏకాంబరం, సుషా ఆలపించిన తమిళ గీతం 'వరువాయ్' బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ పెర్ఫార్మెన్స్ విభాగంలో నామినేషన్ సాధించింది. గ్రామీ చరిత్రలో ఓ తమిళ పాటకు నామినేషన్ దక్కడం ఇదే తొలిసారి. 2027 గ్రామీ నామినేషన్లలో బ్రిటిష్ గాయని రే 11 నామినేషన్లతో ముందుండగా, బియాన్స్ తన కెరీర్‌లో 100 గ్రామీ నామినేషన్లు పొందిన తొలి కళాకారిణిగా చరిత్ర సృష్టించింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com